


# సూర్య


నేటి దినపత్రిక

www.suryaa.com

వైఎస్ఆర్ కడప

మంగళవారం 06 మే 2025





## సంస్థాగత కమిటీలకు...

# 18 డెడ్ లైన్!

కడప బ్యూరో - మేజర్ న్యూస్

- పార్టీ సంస్థాగత ఎన్నికలు పూర్తి చేయండి
- మండల, నియోజక వర్గ కమిటీలను నియమించాలి
- అనుబంధ విభాగాల కమిటీలు ఏర్పాటు చేయాలి
- జిల్లా కమిటీని సిఫార్సు చేయండి
- టీడీపీ నేతలకు అధినేత, సీఎం చంద్రబాబునాయుడు స్పష్టమైన ఆదేశాలు
- మహానాడు వేదికగా పార్టీలో భారీ ప్రక్షాళన?

తెలుగుదేశం పార్టీ నాయకత్వంలో భారీ ప్రక్షాళనకు ఆ పార్టీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సంకల్పించారు. పార్టీని క్షేత్రస్థాయి నుంచి మరింత బలోపేతం చేసే దిశగా ఆయన అడుగులేస్తున్నారు. ఈనెల 27నుంచి 29 వరకు కడపలో నిర్వహించనున్న మహానాడు అందుకు వేదిక కాబోతోంది. ఆ లోపు పార్టీ, అనుబంధ కమిటీలను నియమించాలని ఎమ్మెల్యేలు, పార్టీ నియోజక వర్గ ఇంఛార్జిలకు ఆదేశాలు జారీ చేశారు. ఈనెల 18న డెడ్‌లైన్ విధించారు. ఆ తరువాత రాష్ట్ర కమిటీల నియామకం చేపడతామని ఆయన స్పష్టం చేశారు. కష్టపడి పని చేసే వారికి పార్టీ పదవులు కట్టబెట్టాలని చెప్పారు. వచ్చే మహానాడులో పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారాలోకేష్‌కు పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిండెంట్ పదవి కట్టబెట్టే అవకాశం ఉన్నట్లు పార్టీ నేతలు చెబుతున్నారు. దానికి తగ్గట్టు అధినేత బాబు పావులు కదుపుతున్నారు.

2లో

## వెలుగులు నింపుతున్న ఆర్టీపిపి

రాయలసీమ ప్రాంతానికి మణి మాణిక్యంగా మిగిలిన నిలిచిన ఆర్టీపిపి

210 మెగావాట్ల నుంచి 1650 మెగావాట్ల వరకు అభివృద్ధి చెందిన ఆర్టీపిపి



**ఎర్రగుంట్ల రూరల్, మేజర్‌న్యూస్:** ఎర్రగుంట్ల మండల పరిధిలో ఉన్న డాక్టర్ ఎం.వి.ఆర్ రాయలసీమ థర్మల్ పవర్ ప్రాజెక్టు వెలుగులు నింపుతూ రాయలసీమ ప్రాంతానికి మణి మాణిక్యంగా నిలుస్తోంది. 1983లో రాయలసీమ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ కు అప్పటి ముఖ్యమంత్రి నందమూరి రామారావు శంకుస్థాపన చేశారు ఆ తర్వాత సీఎంగా వచ్చిన చంద్రబాబు నాయుడు హయాంలో 210 మెగావాట్లు విద్యుత్ ఉత్పత్తితో ప్రారంభమైంది. అప్పటి నుంచి ఇప్పటివరకు ఆర్టీపిపీ దినదిన అభివృద్ధి చెందుతూ 1650 మెగావాట్ల వరకు చేరుకుంది. దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో నాలుగో దశలో ఉన్న 5, 6 యూనిట్ ప్లాంట్లు వచ్చాయి. ప్రస్తుతం థర్మల్ విద్యుత్ కేంద్రంలో 1650 మెగావాట్లు ఉత్పత్తి నిరంతరాయంగా జరుగుతుంది. వేసవిలో కూడా బొగ్గు కొరత లేకుండా సరఫరా కూడా బాగా జరుగుతుంది. ఆర్టీపీపికి బొగ్గు సింగరేణి కాలనీ నుంచి ఒరిస్సాలోని తాల్చేర్ బొగ్గు గనుల నుంచి బొగ్గు సరఫరా అవుతుంది. ఆర్టీపిపిలో ఉన్న 1,2,3,4,5,6 ప్లాంట్లు విద్యుత్ ఉత్పత్తి జరగడానికి ప్రతిరోజు 20 వేల టన్నులు బొగ్గు అవసరమవుతుంది ఆరవ యూనిట్‌లో 600 మెగావాట్ల ఉత్పత్తి ఉత్పత్తి జరుగుతుంది.

### ఎన్నో అవార్డులను సొంతం చేసుకున్నఆర్టీపిపి

రాయలసీమ థర్మల్ పవర్ ప్రాజెక్టు ఇప్పటివరకు విద్యుత్ ఉత్పత్తి నిరంతరాయంగా జరుగుతూ ఏపీ జెన్కో పరిధిలోనే ఎన్నో అవార్డుల జాతీయ అవార్డులను సొంతం చేసుకుంది ఇక్కడ పనిచేస్తున్న అధికార సిబ్బంది కాంట్రాక్టర్ వర్కర్లు తమ శక్తివంచలేక పని చేయిస్తూ ఉండడంతో థర్మల్ ఏపీ జెన్కో లోనే అగ్రస్థానంలో నిలుస్తోంది జాతీయ స్థాయిలో విద్యుత్ ఉత్పత్తి సాధనలో ఎన్నో అవార్డులను అందుకున్నారు

## రైతుల ఆర్థికాభివృద్ధికి ప్రణాళికలు సిద్ధంచేయండి ..!

జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి


రెండు రోజుల దక్షిణ మండల వ్యవసాయ పరిశోధన, విస్తరణ సలహా మండలి సమీక్షా సమావేశం



వార్త 2పేజీలో

## కడప అభివృద్ధే... తన లక్ష్యం

కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి



..వార్త 2పేజీలో

## బొల్లవరం దొంగతనం కేసులో నలుగురు అంతర్ రాష్ట్ర దొంగల అరెస్ట్

రూ. 20 లక్షల విలువ చేయు 23.4 తులాల బంగారు రికవరీ

డీఎస్పీ పూతి భావన



2లో

# మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలు




**పులివెందుల, మేజర్‌న్యూస్ :** 2025-2026 ఆర్థిక సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా జిల్లాలోని మైనారిటీస్ లబ్ధిదారులకు (ముస్లింలు, భౌద్ధులు, జైనులు, సిక్కులు మరియు పార్శికులు) ఎకనామిక్ సపోర్ట్ స్కీం (బ్యాంకబుల్ సబ్సిడీ పథకము) నాలుగు స్లాబ్‌లో సబ్సిడీ రుణాలు ఇవ్వనున్నట్లు మున్సిపల్ కమిషనర్ రాముడు ఒక ప్రకటనలో తెలియజేశారు. మొదటి స్లాబ్ క్రింద కిరాణా షాప్, పాన్ షాప్, చికెన్, మటన్ షాప్, ఫ్రూట్స్ స్టాల్స్, కూరగాయలు అమ్మకం, ఎలక్ట్రికల్ రిపైర్స్, సైకిల్ షాప్ మొదలగు పథకాలు ఏర్పాటు చేసుకొనుటకు రూ లక్ష వరకు, రెండవ స్లాబ్ క్రింద ఎ.సి, ఫ్రిడ్జ్ రిపైర్స్ వర్క్స్, ఆటోమొబైల్ స్పేర్స్ యూనిట్స్, బాటరీ సర్వీసింగ్, సేల్స్, సెల్ ఫోన్ రిపైర్స్, సేల్స్, ఫుట్ వేర్ షాప్స్ అవసరమైన మౌలిక సదుపాయాలు, వర్కింగ్ కాపిటల్, ఫాషన్ డిజైన్, బ్యూటీ పార్లర్ మొదలగు పథకాలు ఏర్పాటు చేసుకొనుటకు రూ. 3 లక్షలు వరకు,మూడవ స్లాబ్ క్రింద ఆటోమొబైల్ రంగం, రవాణ రంగం మరియు ఫాబ్రికేషన్ తదితర యూనిట్లు ఏర్పాటు చేసుకొనుటకు రూ. 5లక్షల వరకు, నాలుగవ స్లాబ్ క్రింద ఆటోమొబైల్ రంగం, జనరిక్ మెడికల్ దుకాణాలు, ఫిట్ నెస్ సెంటర్లు ఏర్పాటు రూ. 8 లక్షల వరకు ఋణ సదుపాయం కల్పించుటకై బ్యాంకుల ద్వారా సబ్సిడీ ఋణముల కొరకు ఆన్ లైన్ ద్వారా అర్హులైన మైనారిటీ అభ్యర్థుల నుండి దరఖాస్తులను కోరనున్నట్లు ఆయన తెలిపారు. మైనారిటీస్ వర్గాలకు (ముస్లింలు, భౌద్ధులు, జైనులు, సిక్కులు మరియు పార్శికులు) చెందిన వారై ఉండాలన్నారు. అభ్యర్థి వయస్సు 21 -55 సంవత్సరముల లోపు ఉండీ, వార్షిక ఆదాయము గ్రామీణ ప్రాంతాలకు రూ 1,50 వేలు, పట్టణ ప్రాంతాలకు రూ. 2లక్షల లోపు ఉండాలన్నారు. తెల్లరేషన్ కార్డు, ఆధార్ కార్డు తప్పనిసరి అని ఆయన తెలిపారు. మొత్తం లక్ష్యంలో 33.3 శాతం మహిళలకు కేటాయించడం జరిగిందన్నారు.అభ్యర్థి పాస్ పోర్ట్ సైజు ఫోటో, రవాణ పథకము క్రింద దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు తమ డ్రైవింగ్ లైసెన్స్ తప్పని సరిగా జతపరచవలెన్నారు. కడప జిల్లాలో అర్హత, ఆసక్తి గల మైనారిటీస్ అభ్యర్థులు తమ దరఖాస్తులను 25-05-2025 లోపు ఆన్ లైన్ నమోదు చేసికొని సంబంధిత సర్టిఫికేట్లు జతపరచి సంబంధిత మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మునిసిపల్ కమీషనర్‌కు సమర్పించవలెనని ఆయన తెలిపారు. మరిన్ని వివరాలకు ఆఫీస్ పనివేళలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్సు కార్పొరేషన్, కడప వారిని 9290448452, 08562-241137 సంప్రదించాలని ఆయన కోరారు.

# వైవియు సెమిస్టర్ పరీక్షలు వాయిదా

ప్రొఫెసర్ కె.వి. కృష్ణారావు వెల్లడి

**పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ :** ఈనెల 7వ, తేదీన జరగవలసిన బి.ఏ,బీకాం, బీ,ఎస్సీ, బి.బి.ఏ. బ్యాచిలర్ ఆఫ్ ఒకేషనల్, 4,6. సెమిస్టర్ (రెగ్యులర్, సప్లిమెంటరీ) పరీక్షలు ఏపీ ఐసెట్ పరీక్షల దృష్ట్యా వాయిదా పడ్డట్లు తెలుపుతూ జరగవలసిన 4, 6వ సెమిస్టర్ పరీక్ష 23వ తేదీన నిర్వహింప బడతాయని పరీక్షల నిర్వహణాధికారి ప్రొఫెసర్ కె. వి. కృష్ణారావు తెలిపారు.

# మృతదేహానికి నివాళులర్పించిన డిసిసిబి చైర్మన్ మంచూరి సూర్యనారాయణ రెడ్డి



**అట్లూరు, మేజర్‌న్యూస్:** అట్లూరు మండలం కుంభగిరి గ్రామపంచాయతీ పరిధిలోని ఎస్ వెంకటాపురం అక్కిరెడ్డిపల్లి కాలనీకి చెందిన పొత్తపి చిన్నయ్య 54సం. ఆదివారం రాజుపాలెం దగ్గర ఆటో బోల్తా పడి చనిపోవడంతో వెంటనే సమాచారం తెలుసుకున్న కడప డిసిసిబి చైర్మన్ మంచూరి సూర్యనారాయణ రెడ్డి సోమవారం మృతుని స్వగృహానికి వెళ్లి పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలలతో నివాళులర్పించారు అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యంగా ఉండాలని పార్టీ పరంగా అండగా ఉంటామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో అట్లూరు మండల క్రియాశీల నాయకుడు అరవ శ్రీనివాసుల రెడ్డి, మండల ఎంపీపీ ఇన్చార్జ్ పోతిరెడ్డి రెడ్డయ్య, మండల టిడిపి యువ నాయకుడు పాలకొండు రాజశేఖర్ రెడ్డి, కొమ్మూరు గురు ప్రసాద్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, రాజారెడ్డి, రామచంద్రారెడ్డి, డీలర్ ఎల్లయ్య, గోపాల్, వేణు, పెంచలయ్య పరశురాముడు తదితరులు పాల్గొన్నారు.

# స్కూటర్ అదుపు తప్పి ఫోల్ ఢీకొని ఒకరు మృతి

ఇద్దరికి తీవ్ర గాయాలు



**ఎర్రగుంట్ల రూరల్, మేజర్‌న్యూస్:** ఎర్రగుంట్ల ఐసిఎల్ ఐసిఎల్ సిమెంట్ ఫ్యాక్టరీ దగ్గర బైకు అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న విద్యుత్ స్తంభం ఢీకొని ఒకరు మృతి చెందగా, ఇద్దరికి తీవ్ర గాయాలైన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. ఎర్రగుంట్ల పోలీసులు జరిపిన వివరాల మేరకు ప్రొద్దుటూరు కి చెందిన ముగ్గురు వ్యక్తులు కమలాపురం ఉరుసు అని ఇంట్లో వాళ్లకి చెప్పి మోటార్ బైక్ పైన షేక్ మహమ్మద్ అలీ, షేక్ గౌస్ బాష, షేక్ ఇర్ఫాన్(20) స్కూటర్పై బయలుదేరారు. ముదురు రోడ్డు వైపుగా పోతుండగా ఐసిఎల్ వద్ద ఉన్న ఎలక్ట్రికల్ సిమెంట్ ఫోల్‌కు స్కూటర్‌ను తగిలించారు. ఈ ప్రమాదంలో స్కూటర్ ను నడుపుతున్న షేక్ ఇర్ఫాన్ అతడు స్పాట్లో మృతి చెందాడు. మిగిలిన షేక్ మహమ్మద్ అలీ షేక్ గౌస్ బాషాలు స్వల్ప గాయాలు తగిలినవి. ఎర్రగుంట్ల పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించారు మృతి చెందిన ఇర్ఫాన్ మృతదేహాన్ని ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎర్రగుంట్ల ఎర్రగుంట్ల పోలీసులు తెలియజేశారు.

# చిన్న కుడాల గ్రామంలో రి సర్వే ప్రారంభించిన తాసిల్దార్



**లింగాల మేజర్‌న్యూస్:** లింగాల మండలంలోని సోమవారం నుండి చిన్న కుడాల గ్రామంలో సెకండ్ ఫ్లేస్ రీ సర్వే మొదలైందని తాసిల్దార్ ఈశ్వరయ్య అన్నారు. ఇంతవరకు బోనాల గ్రామంలో రి సర్వే పూర్తయిందని అన్నారు. బోనాల గ్రామంలో మొత్తం గ్రౌండ్ షూటింగ్ పూర్తయిందని వివరించారు.గ్రౌండ్ వ్యాల్యూషన్ రావడానికి టైం పడుతుంది అన్నారు.చిన్న కూడాల గ్రామంలో రీ సర్వేలో భాగంగా విలేజ్ బౌండరీ తీసుకున్నామని ఆయన అన్నారు. ఈ రీ సర్వేకు చిన్న కుడాల గ్రామంలోని రైతులు, మరియు ప్రజలు, సహకరిస్తున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు, విలేజ్ సర్వేర్లు, విఏఏలు, పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించాలని ఎన్ఎంయుఏ నాయకులు తహసీల్దారుకు వినతి



**మైదుకూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కార్మికుల సమస్యల మీద రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు వివిధ రకాల నిరసనల తదనంతరం మైదుకూరు ఎన్ఎంయుఏ డిపో నాయకులు స్థానిక తహసీల్దారుకు సమస్యల మీద వినతిపత్రం అందజేశారు. తహసీల్దారు కార్మక సమస్యల పరిష్కారం కొరకు కృషి చేస్తానని తెలిపారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిపో సెక్రటరీ వి.ఎస్. రాయుడు, డిపో ప్రెసిడెంట్ ఎస్.నాగరాజు, గ్యారేజ్ సెక్రటరీ వై.ఎస్ రాయుడు,కె.సి. కొండయ్య, ఎం.వి. రావు, జి.ఆర్. రెడ్డి,ఎస్.ఎం. షరీఫ్, వై.ఎస్. రెడ్డి, ఐవిఎస్ రెడ్డి మరియు అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

# కార్మిక వర్గపు ఆశాజ్యోతి కారల్ మార్క్స్

పెట్టుబడి పుస్తకంతో ప్రపంచ గతినే మార్చేసిన మహానీయుడు కారల్ మార్క్స్

సీఐటీయూ ఏరియా కార్యదర్శి గపూర్



**పులివెందుల, మేజర్‌న్యూస్:** ప్రపంచంలోనే అరుదైన మేథావి కారల్ మార్క్స్,కార్మిక వర్గపు ఆశాజ్యోతి, పెట్టు బడి పుస్తకంతో ప్రపంచ గతినే మార్చేసిన మహానీయుడు కారల్ మార్క్స్ అని సీఐటీయూ పులివెందుల ఏరియా కార్యదర్శి గపూర్ అన్నారు. ఆయనతో పాటు సీనియర్ జర్నలిస్ట్ సూర్యనారాయణ రెడ్డి స్థానిక గపూర్ డ్రైవింగ్ స్కూల్ నందు కార్ల్ మార్క్స్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ సమాజ పరిణామ క్రమంలో అనేక మతాలు, తత్వాలు ఆవిర్భవించాయని అవి అప్పటినున్న పరిస్థితులకు అప్పటి సమాజానికి మాత్రమే పరిమితం. కారల్ మార్క్స్ పెట్టుబడి అనే గ్రంథం సర్వ మానవాళి విముక్తికి మానవాళి ఉన్నంత వరకూ ఈ సిద్ధాంతం నిలిచి ఉంటుంది అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో చిన్న నరసింహులు పాల్గొన్నారు.

# భక్తి ప్రపత్తులతో గంగా గౌరీ సమేత అగస్త్యేశ్వర స్వామి కళ్యాణం



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** పట్టణ నడిబొడ్డున వున్న అగస్త్యేశ్వర ఆలయంలో నవాహ్నిక దీక్షతో అనగా తొమ్మిది రోజుల దీక్షతో జరుగుతున్న శ్రీ అగస్త్యేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా రెండవ రోజు సోమవారం స్వామి వారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు, అమ్మవారికి ప్రత్యేక పూజలు, గవ్యాంతర పూజలు, మండప పూజలు, దీక్షా హెూమాలు, దేవాలయ బలిహరణ, సాయంత్రం మండప పూజలు, దేవాలయ బలిహరణ, వార్షిక కళ్యాణ మహెూత్సవం, ఉత్సవ మూర్తులు ఆలయ మిరవని కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. వందలాది మంది భక్తాదులు వచ్చి స్వామి వారిని అమ్మవార్లను దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈ.ఓ. కే.రామచంద్రా చార్యులు, ఆలయ చైర్మన్ కొత్తమిద్దె రఘురామి రెడ్డి, పాలక మండలి సభ్యులు, అర్చక స్వాములు పాల్గొన్నారు.

# 10 నుంచి నిత్య కల్యాణ మూర్తులకు బ్రహ్మోత్సవాలు



**కమలాపురం, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని రామాపు రంలో నిత్య కళ్యాణ మూర్తులుగా వెలిసిన శ్రీమహాలక్ష్మి సమేత మోక్ష నారా యణ స్వామి, శ్రీ వల్లిదేవసేన సమేత ద్వికందర షణ్ముఖ సుబ్రమణ్య స్వామి వార్ల బ్రహ్మోత్సవాలు ఈనెల 10వ తేదీ నుంచి 14వ తేదీ వరకు అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. ఈ భువిలో ఎక్కడా లేని రూపాలతో నిత్య కళ్యాణాలు, పచ్చ తోరణాలతో అలరారుతున్న మోక్షనారాయణ, సుబ్రమణ్య స్వామి వార్ల ఆలయంలో బ్రహ్మోత్సవాలు శనివారం గణపతి పూజతో ప్రారంభం అవుతాయని, పుణ్యభూమి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ వ్యవస్థాపక, ప్రధాన సేవకులు, వైఎస్సార్ సీపీ రాష్ట్ర నాయకులు సత్య సాయినాథ శర్మ తెలిపారు. గుంటూరుకు చెందిన వేద ఘనాపాటి వంశీకృష్ణ ఆధ్వర్యంలో వేద పండితులు రామనపల్లె వెంకటేశ్వరశర్మ, శివరామశర్మ, మారుతి శర్మ, ఆలయ అర్చకులు అన్నపురాజు జగదీష్ శర్మ, శ్రీధర్ శర్మ, కైప నాగేంద్ర శర్మ నిర్వహణలో బ్రహ్మోత్సవాల పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. అలాగే ఐదు రోజుల పాటు స్వాముల వారికి ఆలయ మాడ వీధుల 'గుండా వివిధ వాహన సేవలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

**14న బండ లాగుడు పోటీలు:**

మండలంలోని రామాపురంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈ నెల 14వ తేదీన న్యూ కేటగిరి వృషభ రాజములచే బండ లాగుడు పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు నగదు బహుమతులు రూ. 50వేలు, రూ. 40వేలు, రూ. 30వేలు, రూ. 20వేలు, రూ. 5వేలు అందజేస్తామని వారు తెలిపారు. రాత్రి డ్యాన్స్ బేబీ డ్యాన్స్ సంగీత కళాకారులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించను న్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను జయప్రదం చేయాలన్నారు.

# దొంగ డిపారాలు సృష్టించి ఆంజనేయ స్వామి ఆలయం నిర్మాణం అడ్డుకుంటున్నారంటూ కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన పుల్లూరు గ్రామ ప్రజలు



**ఖాజీపేట, మేజర్‌న్యూస్ :** కడప జిల్లా ఖాజీపేట మండలం పుల్లూరు పంచాయతీ పరిధిలోని పుల్లూరు మాలవాడలో గత 30 సంవత్సరాల కిందట ఒక కోతి మరణించింది మరణించిన వానరం ను గ్రామస్తులు సమాధి చేసి ప్రతి సంవత్సరం శ్రీరామనవమి నాడు పండగలు జరుపుకునే వారు అంతేకాకుండా ఎద్దులకు బండలాగుడు పోటీలు మొదలగు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించే వారు గ్రామస్తులు అందరూ ఆంజనేయస్వామి గుడి కట్టుకోవాలని నిర్ణయించుకొని గ్రామస్తులు అందరూ కలిసి గుడిని నిర్మించుకుంటుంటే బద్వేల్ కు చెందిన సంగం.కుమారి అను మహిళ గుడి నిర్మాణం అడ్డుకుంటుంది ఈ స్థలం నేను కటారి.బుజ్జమ్మ అలియాస్ మరియమ్మ భర్త కటారి ప్రసాద్ అను వ్యక్తి దగ్గర కొన్నానని గుడి నిర్మాణం ఆపాలని అడుగడుగునా ఆటంకం తల పెడుతుందనీ గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు సదరు కటారి.బుజ్జమ్మ అలియాస్ మరియమ్మ భర్త ప్రసాద్ ఈమే భర్త కడపలో ఇరిగేషన్ డిపార్ట్మెంట్ లో ఓ ప్రభుత్వ ఉద్యోగి గా పనిచేస్తున్నాడు ఒక ప్రభుత్వ ఉద్యోగి భార్యగా ఉన్న ఈమెకు ప్రభుత్వ స్థలం ఇవ్వడం ఏ విధంగా వర్తిస్తుందని గ్రామ ప్రజలులాపోతున్నారు సదరు కటారి.బుజ్జమ్మ అలియాస్ మరియమ్మ కు 12/2/2004 తారీకున సర్వేనెంబర్ 301 305 306 ప్లాట్ నెంబర్ 11 మూడు సెంట్లు స్థలం నకిలీ డిపారం సృష్టించి బద్వేల్ గ్రామానికి చెందిన సంఘం.కుమారికి విక్రయించిందని పుల్లూరు గ్రామ ప్రజలు వాపోతున్నారు సదరు డిపారాన్ని కాజీపేట ఎమ్మార్వోను ఒరిజినల్ డిపారమా లేక డూప్లికేట్ డి ఫారమా అనీ ఎమ్మార్వో గారినీ వివరణ కోరగా నకిలీ డిపారమని తేల్చి జన్యునస్ సర్టిఫికెట్ ఇవ్వడం జరిగిందన్నారు కావున కటారి.బుజ్జమ్మ అలియాస్ మరియమ్మ భర్త ప్రసాద్ అను ఈమెకు ఇవే కాకుండా పుల్లూరులో ఇంకా రెండు ప్లాట్లు ఈమె పేరు మీద ఉన్నాయని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు సంబంధిత మండల అధికారులు, ఉన్నత అధికారులు విచారణ జరిపి సదరు నకిలీ డిపారంను సృష్టించిన కటారి బుజ్జమ్మ పైన, ఆమె దగ్గర కొని ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణం ను అడ్డుకుంటున్న సంఘం.కుమారి పైన చట్టపరంగా చర్యలు తీసుకోవాలని పుల్లూరు గ్రామ ప్రజలు కడపలోని కలెక్టర్ కు ఫిర్యాదు చేసుకున్నారు.

# గజవాహనంపై భక్తులకు దర్శనమిచ్చిన గోవిందమాంబ శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి





**బ్రహ్మంగారి మఠం, మేజర్‌న్యూస్:** ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన జగద్గురు శ్రీ శ్రీ శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాములవారి 332 వ ఆరాధన గురు పూజ మహెూత్సవాల సందర్భంగా రెండవ రోజు గజవాహనం పైన గోవింద మాంబా సమేత శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారు భక్తులకు దర్శనమిచ్చారు ప్రాతః కాలం నుండి సుప్రభాత సేవలతో కుంకుమార్చనతో విశేషమైనటువంటి పూజా కార్యక్రమాలతో ప్రారంభం కాక వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులకు ఆలయ ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ మేనేజర్ ఈశ్వరయ్య చారి ఆధ్వర్యంలో ఆలయం చుట్టూ ప్రత్యేక విద్యుత్ అలంకారాలతో ప్రత్యేక ఆకర్షణ చేయగా వేసవిని దృష్టిలో ఉంచుకొని కలువ పందిళ్లను ప్రత్యేక వసతులను ఏర్పాటు చేశారు అనంతరం సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా కడప వాస్తవ్యులచే కూచిపూడి భరతనాట్య కార్యక్రమం రాత్రి పాణ్యం దత్త శర్మ చేత హరికథా కాలక్షేప కార్యక్రమాలను నిర్వహించారు స్వామి వారి దర్శనానికి అధిక సంఖ్యలో భక్తులు బారులు తీరారు

# మైనర్లు డ్రైవింగ్ చేస్తే తల్లిదండ్రులకు శిక్ష తప్పదు

## సీఐ టీ.నరసింహులు



వేంపల్లి మేజర్ న్యూస్: వేంపల్లి నాలుగు రోడ్ల కూడలిలో సీఐ నరసింహులు పోలీసు సిబ్బంది తో కలిసి స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. బైక్ నడుపుతున్న మైనర్లకు కౌన్సిలింగ్ ఇచ్చారు.ప్రతిరోజు ప్రపంచంలో నలుమూలల ఏదో ఒక యాక్సిడెంట్ సంబంధించిన వార్తలను మనం వింటూనే ఉంటామని ఒకరు చేసిన తప్పుకు ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. ముఖ్యంగా రాత్రి సమయంలో కొందరు వ్యక్తులు మద్యం సేవించి రోడ్డుమీద మితిమీరిన వేగంతో వెళ్తూ అదుపుతప్పి ప్రాణాలు కోల్పోయినవారు ఎందరో ఉన్నారనీ ప్రస్తుత రోజుల్లో కొందరు పిల్లలు కూడా కార్లు, బైకులు వేసుకొని రోడ్లపై అటూఇటూ ఇష్టానుసారం వెళ్లడం గమనిస్తూనే ఉన్నామన్నారు.ఇలాంటి ఘటనల వల్ల ఈ మధ్యకాలంలో చాలామంది అమాయకుల ప్రాణాలు పోయిన వార్తలు మనం చాలానే చూశామని మైనర్ పిల్లలకి వాహనాలు ఇస్తే మాత్రం అది చట్టరీత్యా నేరమని అన్నారు.తల్లిదండ్రులు మైనర్ పిల్లలకు బైక్ ఇస్తే వారి పైన కఠిన చర్యలు తప్పవని సీఐ నరసింహులు హెచ్చరించారు.

# విజిబుల్ పోలీసింగ్‌తో భద్రతకు భరోసా




**కడప క్రైమ్ - మేజర్ న్యూస్ :** విజిబుల్ పోలీసింగ్ ను మరింత బలోపేతం చేయాలని జిల్లా పోలీసులకు ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ ఆదేశించారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో జిల్లాలో విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా పోలీసు అధికారులు సోమవారం వాహనాల తనిఖీలు నిర్వహించారు. అనుమానితులను విచారించారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలకు అవగాహన కల్పించారు. వాహనాల తనిఖీలు చేపట్టి రోడ్డు భద్రత పై అవగాహన కల్పించారు. ద్విచక్రవాహనం నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచిస్తున్నారు. కార్ల డ్రైవర్లు సీటు బెల్టు వేసుకోవాలన్నారు. సెల్ ఫోన్ డ్రైవింగ్, డ్రంకన్ డ్రైవింగులకు దూరంగా ఉండాలన్నారు. పరిమితికి మించి ప్రయాణీకులను ఆటోలలో తరలిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. రహదారి భద్రత నియమాల ఉల్లంఘనలపై పోలీసులు చర్యలు చేపట్టారు.

# మాలెపాడు గ్రామంలో పర్యటించిన డీఎస్పీ



**ఎర్రగుంట్ల రూరల్, మేజర్‌న్యూస్:** ఎర్రగుంట్ల మండల పరిధిలోని మాలెపాడు గ్రామాన్ని జమ్మలమడుగు డీఎస్పీ వెంకటేశ్వర్లు సోమవారం పర్యటించారు .ఈ సందర్భంగా ఆయన గ్రామంలో ఉన్న గ్రామస్తులకు అవగాహన కల్పించారు ప్రశాంతంగా శాంతియుతంగా ఎలాంటి గొడవలు లేకుండా జీవించాలన్నారు. చిన్న చిన్న విషయాలకు ఘర్షణ పడితే చట్టం కఠినమైన చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటికే ఈ గ్రామంలో ప్రశాంతత నెలకొల్పడానికి పోలీస్ పికెటింగ్ కొనసాగుతుందన్నారు.

# కమలాపురం ఎమ్మెల్యేని కలిసిన డిసిసిబి చైర్మన్ మంచూరి సూర్యనారాయణ రెడ్డి



**అట్లూరు, మేజర్‌న్యూస్:** కడప డిసిసిబి చైర్మన్ మంచూరి సూర్యనారాయణ రెడ్డి సోమవారం కమలాపురం ఎమ్మెల్యే పుత్తా చైతన్యరెడ్డిని కమలాపురం టిడిపి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి డిసిసిబి పదవి నియామకానికి సహకరించినందుకు ఆయనకు శాలువా కప్పి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే పుత్తా చైతన్య రెడ్డి డిసిసిబి చైర్మన్ మంచూరి సూర్యనారాయణ రెడ్డికి పూలమాలవేసి స్వీట్స్ బాక్స్ అందజేసి అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో అట్లూరు మండల టిడిపి క్రియాశీల నాయకుడు అరవ శ్రీనివాసుల రెడ్డి, కొమ్మూరు గురు ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మాహానాడు మైదాన అభివృద్ధి పనులను పరిశీలించిన జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి



**కడప - మేజర్‌న్యూస్ :** కడపలో ఈ నెల 27, 28, 29 తేదీల్లో జరగబోయే మహానాడు కార్యక్రమం కోసం చేపట్టిన ఏర్పాట్లలో భాగంగా సోమవారం పోలిట్ బ్యూరో సభ్యులు, జిల్లా అధ్యక్షులు రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి చింతకొమ్మదిన్నె మండలంలోని పబ్బాపురం గ్రామం సమీపంలో మాహానాడు మైదాన అభివృద్ధి పనులను పరిశీలించారు.భూమి పూజ అనంతరం వేగంగా కొనసాగుతున్న ఏర్పాట్లు మహానాడుకు విశేషంగా సిద్ధమవుతున్నాయి.అంతేగాక, కడపలో నిర్మాణంలో ఉన్న తెలుగుదేశం పార్టీ కొత్త కార్యాలయ భవనాన్ని కూడా సందర్శించి పనుల పురోగతిని సమీక్షించారు.

# యదేచ్ఛగా అక్రమ మైనింగ్

## చోద్యం చూస్తున్న మైనింగ్ అధికారులు

## భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరి ప్రసాద్





వేంపల్లె, మేజర్ న్యూస్: వేంపల్లి,వేములతో పాటు చుట్టుపక్కల గ్రామాలలో యదేచ్ఛగా అక్రమ ముగ్గు రాయి మైనింగ్ ను నిర్వహిస్తు న్నారని భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా వేంపల్లి లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం మాదిరి గానే ఈ ప్రభుత్వంలో కూడా సహజ సంపద అయినటివంటి ముగ్గురాయిని ఎలాంటి అనుమతులు లేకుండా యదేచ్ఛగా తవ్వకాలు జరుగుతున్నాయని వాటిని అరికట్టాలని ఆయన అన్నారు. రాష్ట్రంలో ఎర్రచందనం స్మగ్లింగ్ కంటే ఎక్కువగా మైనింగ్ మాఫియా రెచ్చిపోయి తవ్వకాలు జరుగుతున్నా యని అన్నారు. వేంపల్లి, వేముల మండలాలలో దాదాపు 60 దాకా అక్రమ మైనింగ్ లు నిర్వహిస్తున్నారని తెలుస్తోంది. కోట్ల రూపాయల ముగ్గు రాయిని కొల్ల కొడుతూ వారి ఆర్థిక సామ్రాజ్యాలు నెలకొల్పు కుంటూ రాజకీయాలు చేస్తున్నారని అన్నారు.ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకున్నా మైనింగ్ కార్యకలాపాలను నిర్వహిస్తున్నారని అన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించడం కోసం కాకుండా తమ స్వలాభం కోసం రాజకీయాలు చేస్తున్నారని చెప్పారు. ఈ మధ్యకాలం లో వేముల మండలం ఒకరిని హత్య చేసేందుకు మైనింగ్ తవ్వకాల కు ఉపయోగించే జిలెటిన్ స్టిక్స్ వాడారు అంటే ఎంత మేరకు మైనిం గ్ జరుగుతా ఉందో అర్థమవుతుంది అని అన్నారు. కూటమి ప్రభుత్వంలోని కొంతమంది నాయకులు ప్రభుత్వా నికి చెడ్డ పేరు తెస్తూ ఉన్న అధికారులు స్పందించకపోవడం దారుణ మని అన్నారు. ప్రజా సంపదను ప్రభుత్వ అనుమతులు లేకుండా దోచుకుంటున్న మైనింగ్ మాఫియా పై చట్టపరమైన చర్యలు తీసుకోవా లని కోరారు. ఇటీవల అక్రమ మైనింగ్ తవ్వకాలలో వేముల మండ లం అమ్మయ్య గారి పల్లి గ్రామానికి చెందిన చిట్టిపోయిన రామచంద్ర మృతి చెందిన విషయం అందరికీ తెలిసిందే. కావున తహసిల్దార్ స్పందించి అక్రమ మైనింగ్ ను అపాలని ఆయన అన్నారు. ఈ కార్య క్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షురాలు పి. సుస్మా, మండల శాఖ అధ్య క్షుడు ఈశ్వర్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సునీల్, ప్రసాద్, చరణ్, రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# హత్యాయత్నం కేసులో ముద్దాయి అరెస్టు



ఖాజీపేట మేజర్ న్యూస్ ఖాజీ పేట మండలం డాంఖాన్ పల్లె గ్రామంలో అన్న కుటుంబం పై దాడి చేసి గాయపరిచిన దాదం నాగేశ్వర రావు ను సోమవారం నాడు అరెస్ట్ చేసినట్లు ఖాజీపేట సీఐ మోహన్ తెలిపారు. సోమవారం నాడు విలేఖర్లతో సీఐ మాట్లాడుతూ డాంఖాన్ పల్లె గ్రామానికి చెందిన దాదం నాగేశ్వర రావు అనే వ్యక్తి యొక్క భార్య పార్వతిని అతని అన్న అనం తరావు 2015 లో నరికి చంపాడు. అప్పట్లో అనంతరావు పైన తమ్ముడు నాగేశ్వర రావు హత్యకేసు నమోదు చేశారు. కొంతకాలం తర్వాత పెద్దమనుషుల, బంధువుల సమక్షం లో అన్న అనంతరావు తమ్ముడు నాగేశ్వర రావుకి ఇరభై లక్షలు ఇచ్చేవిధంగా ఒప్పం దం జరిగి కేసు రాజీ చేసుకున్నారు. అనంత రావు ఒప్పందం జరిగిన మొత్తంలో పదహారు లక్షలు చెల్లించి మిగతా సొమ్ము చెల్లించకుం డా దాదాపు ఒకటిన్నర సంవత్స రం నుండి కాలయాపన చేస్తూ తమ్మునితో గొడవలు పడుతూండేవాడు. దీంతో విసిగిపో యిన నాగేశ్వరరావు తన భార్యను చంపడమే కాక తన పిల్లల్ని అనాథల్ని చేసి అవమానక రంగా మాట్లాడుతున్న అన్న కుటుంబంపై ప్రతీకారం తీర్చుకోవాలన్న ఉద్యేశ్యంతో ఏప్రిల్ 28 వ తేదీన మచ్చుకత్తితో అనంత రావు కుటుంబం పైకి వెళ్ళాడు. అనంతరావు అక్కడ లేకపోవ టంతో అడ్డగించిన వదిన లక్ష్మీదేవి పైన అడ్డువచ్చిన సమీప బంధువు నవీన్ రావు పైన దాడిచేసి గాయపరిచాడు. అనంతరావు పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ముద్దాయి నాగేశ్వరరావును సోమవారం నాడు అరెస్ట్ చేసి రిమాండుకు పంపినట్లు సిఐ మోహన్ తెలిపారు.

# భవిష్యత్తు అంతా సైన్స్‌దే




కడప సిటీ మేజర్ న్యూస్. జిల్లా కేంద్ర గ్రంథాలయం, కడప నందు జరుగు చున్న వేసవి విజ్ఞాన శిబిరాలలో రసాయన శాస్త్రము ఉపయోగాలు, తెలుగు వ్యాకరణం ,ఇంగ్లీస్ గ్రామర్ తరగతులను నిర్వహించడం జరిగినది. ఈరోజు ఉదయం మొదటి పిరి యడ్‌లో విద్యార్థులకు రసాయన శాస్త్రం అం టే పదార్థ, పదార్థాల తయారీ , లక్షణాలు, నిర్మాణం, ప్రతి చర్యలను అధ్యన యం చేసే సైన్సు శాఖను రసాయన శాస్త్రం అంటారు అని రసాయన శాస్త్ర అధ్యాపకులు కె.రవి కుమార్ విద్యార్థులకు తెలియజేసారు. పకృతిలో ఉన్న విభిన్న పదార్థాలు మరియు వాటి లో రోజువారీ జీవితంలో వచ్చే మార్పు లను మనం చూస్తున్నా మని పాల నుండి పెరుగు ఏర్పడటం, చెరుకు రసం నుండి వెనిగర్ ఏర్పడటం ఇనుము తుప్పు పట్టడం వంటివి మార్పులకు ఉదాహరణలు. సైన్సు సౌలభ్యం కోసం సైన్సు వివిధ విభాగా లుగా ఉప విభజన చేయబడినవి అవి కెమిస్ట్రీ, ఫిజిక్స్, బయాలజీ ,జియాలజీ అని తెలియ జేసారు. రెండవ పీరియడ్‌లో తెలుగు వ్యాక రణంలో చదివేటప్పుడు, రాసేటప్పుడు పదాల మద్య వాక్యాలమద్య ఎక్కడ ఆపాలో, ఎక్కడ ఆగాలో ఎలా అర్థం చేసుకోవాలో తెలిపే విరామ చిహ్నాలు. వాక్యాలలో భావాన్ని శైలిని వత్తిడినిస్పష్టతను ఇవ్వడం కోసం ఉపయోగిం చే గుర్తులే విరామ చిహ్నాలు అని జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు సమీర్ బాష విద్యార్థు లకు తెలియ జేయడం జరిగినది. ఇంగ్లీష్ బాష నిత్యజీవితంలో అనేక విధాలుగా ఉప యోగపడుతుందని ఇది వ్యాపార, విద్యా, సంకేతిక కమ్యునికేషన వంటి వివిధ రంగా ల్లో ఒక ముఖ్యమైన బాషగా ఉందని ఇంగ్లీష్ బాష వివిధ దేశాలు సంస్కృతుల మద్య కమ్యూ నికేషన్ కోసం ఒక సాధారణ మాధ్య మంగా పనిచేస్తుందని ఇంగ్లీష్ ఒక బాషగా నేర్చు కోవాల్సిన అవసరం ఉందని ఇంగ్లీష్ టీచర్ పద్మలత విద్యార్థులకు వివరిచడమే కాకుండా ఇంగ్లీష్ గ్రామర్ కుడా విద్యార్థులకు నేర్పిం చడం జరిగినది. కార్యక్రమంలో డిప్యూటీ లైబ్రేరియన్ ఎలిసేట్టి పవన్‌కుమార్, లైబ్రేరి యన్ సుబ్రహ్మణ్యం, జేమ్స్, రికార్డ్ అసిస్టెంట్ సుబ్బమ్మ , రమణ పాల్గొన్నారు.

# అందం ప్రమాణాలను సవాలు చేసే రోజు

## నేడు అంతర్జాతీయ నో డైట్ డే

ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: మే 6న జరిగే అంతర్జాతీయ నో డైట్ డే, శరీర సానుకూలతను ప్రోత్సహిస్తుంది మరియు ఆహార సంస్కృతి యొక్క ఒత్తిళ్లను సవాలు చేస్తుంది. ఇది మీ శరీరాన్ని ఉన్నట్లుగా స్వీకరించడాన్ని అంగీకరించడాన్ని ప్రోత్సహిస్తుంది.

**అంతర్జాతీయ నో డైట్ డే అంటే ఏమిటి?**

మే 6న జరుపుకునే ఇది శరీర సానుకూలతను ప్రోత్సహిస్తుంది, ఆహార సంస్కృతిని తిరస్కరిస్తుంది మరియు స్వీయ అంగీకారాన్ని నొక్కి చెబుతుంది.

ఈ రోజు బరువు వివక్షత, కొవ్వు భయం నిర్బంధ ఆహారాల ప్రమాదాలను హైలైట్ చేస్తుంది.

ఇది తినే రుగ్మతలు మరియు బరువు సంబంధిత శస్త్రచికిత్సల ద్వారా ప్రభావితమైన వారికి నివాళి అర్పిస్తుంది.

వ్యక్తులు తమ శరీరాలను ఉన్నట్లుగానే అభినందించేలా ప్రోత్సహిస్తుంది, స్వీయ ప్రేమ మరియు విశ్వాసాన్ని పెంపొందిస్తుంది.

సామాజిక సౌందర్య ప్రమాణాలను మరియు అవాస్తవ అంచనాలను సవాలు చేయడానికి పిలుపు.

మే 6న జరుపుకునే అంతర్జాతీయ నో డైట్ దినోత్సవం, శరీర సానుకూలతను ప్రోత్సహిస్తుంది, బరువు వివక్షత గురించి అవగాహన పెంచుతుంది మరియు సామాజిక సౌందర్య నిబంధనలను సవాలు చేస్తూ స్వీయ అంగీకారాన్ని ప్రోత్సహిస్తుంది.

**అంతర్జాతీయ ఆహార రహిత దినోత్సవ చరిత్ర**

1992లో బ్రిటిష్ స్త్రీవాది మేరీ ఎవాన్స్ యంగ్ స్థాపించిన ఇంటర్నేషనల్ నో డైట్ డే యుకేలో ప్రారంభమైంది మరియు త్వరగా అంతర్జాతీయ గుర్తింపు పొందింది.

దీని ప్రారంభోత్సవ వేడుకలో లండన్‌లోని హైడ్ పార్క్‌లో "డిచ్ దట్ డైట్" స్టిక్కర్లు ధరించిన విభిన్న మహిళల బృందంతో ఒక చిన్న పిక్నిక్ జరిగింది.

కాలక్రమేణా, ఇది నేషనల్ ఈటింగ్ డిజార్డర్స్ అసోసియేషన్ వంటి సంస్థల మద్దతుతో సోషల్ మీడియా ఆధారిత ప్రచారంగా పరిణామం చెందింది. శరీర అంగీకారాన్ని ప్రోత్సహించడం, సామాజిక సౌందర్య ప్రమాణాలను సవాలు చేయడం ఆహార సంస్కృతి హానికరమైన ప్రభావాల గురించి అవగాహన పెంచడం ఈ రోజు ప్రాథమిక లక్ష్యం. ఇది ఏ పరిమాణంలోనైనా ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వడానికి కీలకమైన జ్ఞాపికగా పనిచేస్తుంది మరియు తీవ్రమైన డైటింగ్‌తో ముడిపడి ఉన్న ప్రమాదాలను హైలైట్ చేస్తుంది.

**అంతర్జాతీయ నో డైట్ దినోత్సవాన్ని ఎలా జరుపుకోవాలి**

అంతర్జాతీయ నో డైట్ దినోత్సవాన్ని ఎలా జరుపుకోవాలో ఇక్కడ కొన్ని ఆలోచనలు ఉన్నాయి:

1. మీ శరీరాన్ని అది ఉన్నట్లుగానే ఆలింగనం చేసుకోండి, దాని ప్రత్యేకతను మరియు అందాన్ని జరుపుకోండి.
2. ఇతరులకు స్ఫూర్తినిచ్చేందుకు సోషల్ మీడియాలో శరీర సానుకూలత యొక్క సాధికారత సందేశాలను పంచుకోండి.
3. ఆహార సంస్కృతి మరియు బరువు వివక్షత యొక్క హానికరమైన ప్రభావాల గురించి మీకు ఇతరులకు అవగాహన కల్పించండి.
4. తినే రుగ్మతలు బరువు సంబంధిత శస్త్రచికిత్సల ద్వారా ప్రభావితమైన వారికి మద్దతు ఇవ్వండి గౌరవించండి.
5. స్వీయ అంగీకారానికి చిహ్నంగా, ఆనందకరమైన, అపరాధ భావన లేని భోజనం లేదా స్నాక్స్‌ను మీరే ఆస్వాదించండి.
6. సామాజిక సౌందర్య ప్రమాణాలను సవాలు చేయండి స్వీయ-ప్రేమను ప్రోత్సహించండి, అంతర్గత శ్రేయస్సు ప్రాముఖ్యతను నొక్కి చెప్పండి.

డైటింగ్ చేయకపోవడం గురించి 10 అద్భుతమైన వాస్తవాలు

1. డైటింగ్ పురాతన గ్రీస్ కాలం నాటిది, అక్కడ హిప్పోక్రేట్స్ బరువు నిర్వహణ కోసం "తేలికపాటి ఆహారం" సూచించారు.
2. కేలరీలను లెక్కించే భావన 20వ శతాబ్దం ప్రారంభంలో ప్రవేశపెట్ట బడింది.
3. క్యాబేజీ సూప్ డైట్ వంటి ఫ్యాడ్ డైట్‌లు 1950లలో ప్రజాదరణ పొందాయి.
4. రోజుకు 800 కంటే తక్కువ కేలరీలు కలిగిన క్రాష్ డైట్‌లు పోషక లోపాలు మరియు గుండె సమస్యలకు దారితీయవచ్చు.
5. ఒకప్పుడు కొలెస్ట్రాల్‌కు కారణమని చెప్పబడిన గుడ్లు ఇప్పుడు పోషకమైనవి మరియు గుండెకు ఆరోగ్యకరమైనవిగా పరిగణించబడు తున్నాయి.
6. అల్పాహారం తీసుకోవడం వల్ల జీవక్రియ వేగవంతం కాకపోవచ్చు.
7. గ్లూటెన్ రహిత ఆహారాలు ప్రధానంగా సెలియాక్ వ్యాధి ఉన్నవారికి సిఫార్సు చేయబడతాయి.
8. భోజనం దాటవేయడం వల్ల స్నాక్స్ ఎక్కువగా తీసుకోవడం వల్ల బరువు పెరగవచ్చు.

## స్వామిత్వ సర్వేకు అందరూ సహకరించాలి

### డిప్యూటీ ఎంపిడిఓ సురేష్ బాబు



చెన్నూరు మేజర్ న్యూస్: స్వామిత్వ సర్వేకు ప్రజలందరూ సహకరించాలని డిప్యూటీ ఎంపిడిఓ సురేష్ బాబు గ్రామస్థులకు సూచించారు. మండలంలోని శివాలపల్లి గ్రామంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు ఆధ్వర్యంలో సచివాలయ సిబ్బంది రోవర్ ద్వారా నీర్వహిస్తున్న స్వామిత్వ సర్వేను సోమవారం డిప్యూటీ ఎంపిడిఓ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామిత్వ సర్వే ద్వారా ప్రతీ ఇంటి యజమానికి యాజమాన్య హక్కులు పొందుతారన్నారు. గ్రామంలోని ప్రతి ఆస్తి ఖచ్చితమైన విస్తీర్ణంపై ఆస్తి రికార్డుల సృటించడం జరుగుతుందన్నారు. సర్వే ద్వారా ఆస్తి సంబంధిత వివాదాలను తగ్గించడం జరుతుందన్నారు. ప్రతి గృహానికి హక్కు కల్పించడం ప్రధాన సర్వే లక్ష్యమన్నారు. సర్వేలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. ప్రతి ఒక్కరూ సర్వేకు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు,సచివాలయ సిబ్బంది డిజిటల్ అసిస్టెంట్ బాలాజి,ఇంజనీరింగ్ అసిస్టెంట్ హర్షిత తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించండి



పోరుమామిళ్ల మేజర్ న్యూస్. సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించి ప్రజలకు అందుబాటులో ఉండాలని పోరుమామిళ్ల ఎంపీడీవో రమణారెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆయన పోరుమామిళ్ల పట్టణంలోని సచివాలయం -1. 2, 3. 4 అకస్మాత్తుగా తనిఖీ చేశారు. పలు అంశాలపై సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాలా సచివాలయాల్లో సిబ్బంది గైర్హాజరవుతున్నట్టు ఫిర్యాదులు వస్తున్నాయని తెలిపారు. సిబ్బంది ఉదయం నుంచి సాయంత్రం వరకు కార్యాలయంలో ఉంటూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. సమయపాలన పాటించకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వం నిర్దేశించిన సర్వేలను కూడా గడువులోపు పూర్తిచేయాలని సూచించారు.

# కార్మిక వర్గపు ఆశా జ్యోతి కారల్ మార్క్స్

జమ్మలమడుగు మేజర్ న్యూస్:కార్మిక వర్గపు ఆశాజ్యోతి ప్రపంచ గతిని స్థితిని మార్చేసిన దాస్ క్యాపిటల్ రూపకర్త కారల్ మార్క్స్ అని చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వీరనాల శివ నారాయణ, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్ తెలిపారు. సోమవారం నాడు జమ్మలమడుగులో స్థానిక ఎన్జీవో కార్యాలయంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో కారల్ మార్క్స్ జయంతిని నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ కార్మికులారా ఏకంకండి అనే నినాదంని నినదించిన రూపకర్త కారల్ మార్క్స్ అన్నారు. రూపుమాపడం కోసం కార్మిక వర్గ రాజ్య స్థాపన కోసం అనునిత్యం పరితపించిన గొప్ప వ్యక్తి మార్క్స్ అన్నారు. దాస్ క్యాపిటల్ రూపకర్త పెట్టుబడిదారి సమాజం అంతమవడం ఖాయమని కార్మిక వర్గ రాజ్యపు స్థాపన ఖాయమని నినదించాడన్నారు. ప్రపంచంలోని పెట్టుబడిదారీ వర్గం సంక్షోభంలో ఏర్పడినప్పుడు దాని నుంచి బయటపడడం కోసం ఇప్పటికీ దాస్ క్యాపిటల్ ని చదువుతుందన్నారు. ఎన్నో అంత చిక్కని ప్రశ్నలకు సమాధానం దాస్ క్యాపిటల్ లో ఆనాడే కార్లు మార్క్స్ రచించడం జరిగింది అన్నారు. మార్క్సిజం అజేయమని కష్టజీవులు కార్మికులు కోసం అనునిత్యం పరితపించేవాడు అన్నారు. ఇప్పుడు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాసే



విధంగా లేబర్ కోడ్లను రద్దుచేసి నాలుగు లేబర్ కోర్టులను తీసుకొని వచ్చి పని గంటల సైతం ఈరోజు పెంచే విధంగా దాసోహం అనే విధంగా తమ పద్ధతులు వ్యవరించడం జరుగుతుందన్నారు. కార్పొరేట్ శక్తులకు ప్రభుత్వ రంగ సంస్థలని అమ్మేసే ప్రయత్నం జరుగుతుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ ప్రైవేటుపరం చేస్తున్నారన్నారు. మార్క్ చెప్పినట్టు కార్మిక వర్గ రాజ్యపుస్థాపనకై ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు కృష్ణారెడ్డి,నాగన్న, ఓబన్న తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

జమ్మలమడుగు మేజర్ న్యూస్: ప్రభుత్వ ఉపాధ్యాయులు సమస్యలు వెంటనే పరిష్కరించాలని జమ్మల మడుగు మండల తాసిల్దార్‌కు ఈరోజు ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిటిఎఫ్ -257 రాష్ట్ర స్థాయిలో సంఘం ఇచ్చిన పిలుపుమేరకు ఈరోజు జమ్మలమడుగు తాలుకా కేంద్ర తాసిల్దార్ కార్యాలయం ఎదుట జమ్మలమడుగు,మైలవరం మరియు పెద్దముడియం మండలాల అధ్యక్ష, కార్య దర్శులు మరియు ఏపీ టీఎఫ్ కార్యకర్తలు ధర్నా మరియు తాసిల్దార్ జమ్మలమడుగు వారికి మెమోరాండం సమర్పణ కార్యక్రమంలో పాల్గొన్నారు. సందర్భంగా జిల్లా అధ్యక్షుడు నర్సింహారెడ్డి, ఉపాధ్యక్షులు మాట్లాడుతూ ఇంతకు ముందు ఉన్న విధంగానే 3రకాల పాఠశాల లనే కొనసాగించాలని అలాగే యుపి స్కూల్ లలో అసిస్టెంట్ పోస్టులను మాత్రమే కేటాయించి పాఠశాలలను బలోపేతం చేయాలని కోరడం జరిగింది. సి.నాగరాజు



స్టేట్ కౌన్సిలర్ మాట్లాడుతూ 12 పిఆర్ సి కమిషన్ ను వెంటనే నియమించాలని అలాగే పెండింగ్ ఉన్న బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే సిపి ఎస్ ను రద్దు చేయాలని కోరారు. ప్రాథమిక పాఠశాలల్లో కనీసం 2ఎస్జిటి పోస్టులను విద్యార్థులు సంఖ్యతో సంబంధం లేకుండా నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నేతలు సంజీవ రాయుడు ,సురేంద్ర,సుధాకర్,రమేష్,కుళ్లాయి స్వామి మొదలైన కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రవేట్ పాఠశాలలో ఉచిత ప్రవేశాలకు దరఖాస్తు ఆహ్వానం

### ఎర్రగుంట్ల మండల విద్యాశాఖ అధికారి శివప్రసాద్



ఎర్రగుంట్ల రూరల్ మేజర్ న్యూస్: విద్యా హక్కు చట్టం కింద పేద వర్గాల విద్యార్థులకు ప్రైవేటు పాఠశాలల్లో ఉచిత విద్యకు సంబంధించి ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవాలని ఎర్రగుంట్ల ఎంఈఓ శివప్రసాద్ తెలిపారు సోమవారం నాడు వారు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం అన్ని ప్రైవేటు పాఠశాలల్లో 2025- 26 సంవత్సరానికి ఒకటో తరగతిలో ప్రవేశాలు ప్రారంభమయ్యాయని తెలిపారు. 25% సీట్లు పేద వర్గాల పిల్లలకు కేటాయించాలని తెలియజేశారు సీబీఎస్ఈ స్టేట్ సిలబస్ ను అనుసరిస్తున్న పాఠశాలల్లో ప్రవేశం పొందడానికి ఈనెల 19 లోపు దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలియజేశారు. ఈ పథకానికి అనాధ పిల్లలు హెచ్ఐవి బాధితులు దివ్యాంగులు షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూలు తెగలు బిసి మైనారిటీ మరియు ఓసి అల్పాదాయ వర్గాల చెందిన విద్యార్థులు అర్హులు కావున తల్లిదండ్రులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని మండల విద్యాశాఖ అధికారి తెలియజేశారు

### సయ్యద్ షా బడే గౌస్ పీరా ఖాద్రి ఆధ్వర్యంలో

## చిన్నారులకు ఉచితంగా ఖత్నా (వడుగులు) నిర్వహణ



జమ్మలమడుగు మేజర్ న్యూస్: జమ్మలమడుగు పట్టణంలోని ఆస్థాన ఏ గౌసియా పీఠాధిపతి సయ్యద్ షా బడే గౌస్ పీరా ఖాద్రి ఆధ్వర్యంలో ఆదివారం జమ్మలమడుగు నియోజకవర్గంలోని జమ్మలమడుగు, ముద్దనూరు, పెద్దముడియం మండలాలకు చెందిన ముస్లిం సోదరుల చిన్నారులకు ఉచితంగా ఖత్నా (వడుగులు) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆస్థాన ఏ గౌసియా పీఠాధిపతి బడే గౌస్ పీరా ఖాద్రి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వేసవి సెలవుల్లో పేద ముస్లింల చిన్నారులకు తమ ఆస్థానం ఆస్థాన ఏ గౌసియా తరపున ఉచితంగా ఖాత్నా (వడుగులు) నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఏమేరకు పలగాడి సెంటర్లో ఉన్న గౌసియా షాదీ ఖానా నందు 3మండలాలకు చెందిన దాదాపు 72మంది ముస్లిం సోదరులచిన్నారులకు ఒక జత బట్టలు, 5కేజీల గోధుమపిండి, ఒక కేజీ చక్కర, ఒక కేజీ బెల్లము, అర కేజీ నెయ్యి, పండ్లు, దారి ఖర్చులకు రూ.100 డబ్బులు అందజేసి చిన్నారులకు ఖత్న నిర్వహించి కార్యక్రమంలో పాల్గొన్న వారి బంధువులకు అందరికీ విందు ఏర్పాటు చేసి కార్యక్రమం విజయవంతంగా పూర్తి చేసినట్లు పీఠాధిపతి తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఠాధిపతి కుమారులు గురువులు సయ్యద్ షా తాహిర్ పీరాన్ ఖాద్రి, ముస్లిం పెద్దలు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ ఉద్యోగుల డిమాండ్ వెంటనే పరిష్కరించాలి

### -ఆర్డీవో కు సమస్యలపై వినతి పత్రం



జమ్మలమడుగు మేజర్ న్యూస్: ఆర్టీసీ ఉద్యోగులు మరియు సిబ్బంది న్యాయమైన సమస్యలు వెంటనే పరిష్కరించాలని జమ్మల మడుగు ఆర్డిఓ ఆదిమూలం సాయి శ్రీ కు ఈరోజు జమ్మలమడుగు ఆర్టీసీ యూనియన్ నాయకులు మరియు సిబ్బంది వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆర్టీసీ యూనియన్ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఆర్టీసీలో ఉన్నటువంటి అపరిష్కృత సమస్యల పరిష్కారం పై నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ ఆధ్వర్యంలో 33 డిమాండ్ల పైన యాజమాన్యానికి లెటర్ ఇచ్చిననూ ఇంతవరకు ఏ ఒక్క సమస్య పరిష్కారం కాక పోగా అంచెలంచెలుగా యాజమాన్యానికి నిరసన తెలియజేస్తున్నప్పటికీ యాజమాన్యంలో ఎటువంటి స్పందన రానందున రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు ఈరోజు అనగా రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ కు వినతి పత్రం అందజేశామని. ఇందులో ప్రధాన డిమాండ్లు 1/ 2019 సర్కులర్ అమలు చేయాలని మహిళలకు చైల్డ్ కేర్ లీవులు మంజూరు చేయాలని వెంటనే ప్రమోషన్లు కల్పించాలని , గ్యారేజ్ నందు సరైన పనిముట్లు కనిపించాలని అనారోగ్య సెలవులకు పూర్తి జీతం చెల్లించాలని పారదర్శక మైన ట్రాన్స్ఫర్ పాలసీని అమలు చేయాలని రిటైర్డ్ ఉద్యోగులకు సూపర్ లగ్జరీ బస్సులు అనుమతించాలని ఏ పీ ఎస్ ఆర్టీసీలో ఉన్న కేడర్స్ స్ట్రెంత్ అమలు చేయాలని అవుట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కడప రీజినల్ చైర్మన్ శేషన్న, నాగేంద్ర, రమణ, సి సిశేఖర్,నూర్ తదితరులు పాల్గొన్నారు

# సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన



కడప రూరల్ మేజర్ న్యూస్: నగరంలోని ఏడవ డివిజన్, శంకరా పురం, గుర్రాల మిద్దె వీధిలో రూ, 16 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు, డ్రైనేజీ పనులకు సోమవారం ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి పూజలు నిర్వహించి ,కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు వసతులు కల్పించినప్పుడే, సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వం అని, ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చి తీరుతుందని చెప్పారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అర్జీలను పరిశీలించి వెంటనే పరిష్కరించాలి

## - తహసిల్దార్ అక్బల్ బాషా, - ఎంపీడీవో రామకృష్ణ

దువ్వూరు, మేజర్ న్యూస్ : మండల ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా స్వీకరించే అర్జీలను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని తహసిల్దార్ అక్బల్ బాషా,మండల అభివృద్ధి అధికారి సి. రామకృష్ణలు మండల అధికారులను ఆదేశించారు. సోమవారం మండల తహసిల్దార్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అర్జీల స్వీకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల తహసిల్దార్ అక్బర్ బాషా, మండల అభివృద్ధి అధికారి రామకృష్ణలు హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ ప్రజలు ఇచ్చిన అర్జీలకు అధికారులు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ జరిపి వారికి న్యాయం చేయాలన్నారు. అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలని సూచించారు. ఈ సందర్భంగా పలువురు వివిధ రకాల అర్జీలు అందించారు. వీటిని వెంటనే సంబంధిత అధికారులు పరిష్కరించాలని మండల అధికారులకు సూచించారు. కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్‌లో మండల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్



వీడియో కాన్ఫరెన్సో అధికారులతో మాట్లాడుతూ గ్రామాలలో మంచి నీటి సమస్య ఎక్కడ కనిపించకూడదని సూచించారు. ఉపాధి హామీ కూలీలు ఉదయం 6 గంటల నుంచి పనికి వెళ్లేలా చూడాలని అధికారులు తెలపాలని సూచించారు. కార్యక్రమంలో మండల ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శివకుమార్, ఐసిడిఎస్ సూపర్వైజర్లు వరలక్ష్మి, హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ,వీఆర్వోలు, తదితరులు పాల్గొన్నారు.


# తులసిరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన సతీష్ రెడ్డి తనయుడు



వేంపల్లె, మేజర్ న్యూస్: వేంపల్లె గ్రామంలో ఉన్న సమస్యలపై పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి తులసిరెడ్డితో వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్ రెడ్డి తనయుడు రోహన్ నాగిరెడ్డి చర్చించారు. సోమవారం వేంపల్లెలో ఉన్న పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి తులసిరెడ్డిని వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్ రెడ్డి తనయుడైనా రోహన్ నాగిరెడ్డి కలిశారు. రోడ్లపై చెత్త చెదారంతో పాటు వీధుల్లో పారిశుధ్యం అధ్వానంగా మారిందని వారు అన్నారు. రోడ్ల విస్తరణ, డ్రైనేజీ పనులు నత్తనడకన సాగుతుండడంతో ప్రజలకు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రైతు బజార్ పూర్తి అయినప్పటికి అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రారంభానికి నోచుకోలే దన్నారు. అపరిశుభ్రతంగా ఉండడం వలన మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్ వంటి విష వ్యాధులు వ్యాప్తి చెందుతున్నట్లు తెలిపారు. వేంపల్లె గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కారం కోసం చేపట్టాల్సిన కార్యచరణపై ఇరువురు చర్చించారు. తులసిరెడ్డిని కలిసిన వారిలో వైసీపీ నేతలు భరత్ కుమార్ రెడ్డి, లోకేష్, పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్ ఛార్జ్ ధృవకుమార్ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్నలు పాల్గొన్నారు.

# ముస్లిం మైనారిటీల పట్ల వైకాపాది మొసలి కన్నీరు

**డాక్టర్ ఎన్. తులసి రెడ్డి**



వేంపల్లె, మేజర్ న్యూస్: ముస్లిం మైనారిటీల పట్ల వైకాపా ది మొసలి కన్నీరు.వక్ఫ్ సవరణ చట్టం పై వైకాపా ది డబుల్ గేమ్.రెండు నాల్కల ధోరణి.ద్వంద్వ నీతి. లోక్ సభలో వక్ఫ్ సవరణ చట్టానికి వైకాపా వ్యతిరేకంగా ఓటు వేసింది.కానీ రాజ్య సభ లో అనుకూలంగా ఓటు వేసింది. డబుల్ గేమ్ ఆడింది. పౌర సత్వ సవ రణ చట్టానికి కూడా బిజెపి కి అనుకూలంగా వైకాపా ఓటువేసింది. వైకాపా స్థిరత్వం లేని పార్టీ. మోడీ, అమిత్ షా అంటే చెప్పలేనంత భయం.బిజెపి చేతిలో టిడిపి, జనసేన,వైకాపాలు కీలు బొమ్మలు. రాష్ట్రంలో బిజెపి అంటే అర్థం వేరు. బి అంటే బాబు, జె అంటే జగన్, పి అంటే పవన్.

**హిందూ అనే పదం బిజెపి పేటెంట్ కాదు**

బిజెపి పుట్టక ముందే హిందూ అనే పదం వాడుకలో ఉంది. హైందవ సంస్కృతికి దాదాపు ఐదు వేల సంవత్సరాల చరిత్ర ఉంది.కానీ బిజెపి పుట్టింది నిన్న గాక మొన్న 1915లో హిందూ మహా సభ పుట్టింది. 1925లో ఆర్ఎస్ఎస్ పుట్టింది.1951లో భారతీయ జన సంఘ్ పుట్టింది.1964లో విశ్వ హిందూ పరిషత్ పుట్టింది.1980 లో బిజెపి పుట్టింది.కానీ 1878 లోనే సుబ్రమణ్యం అయ్యర్ మద్రాస్ లో హిందూ దిన పత్రికను ప్రారంభించారు అప్పటికి పైన పేర్కొన్న సంస్థలు,పార్టీలు పుట్టలేదు. 1904లోనే సారే జహాసే అచ్చా హిందుస్థాన్ హమారా అనే దేశ భక్తి గీతాన్ని మహమ్మద్ ఇక్బాల్ అనే ముస్లిం వ్రాశాడు.అప్పటికి పైన పేర్కొన్న సంస్థలు,పార్టీలు పుట్ట లేదు. 1907 లోనే జైహింద్ అనే పదాన్ని వాడుకలోకి తెచ్చాడు అబిద్‌హసన్ అనబడే ముస్లిం.దీనికి మరింత ప్రాచుర్యం తెచ్చారు సుభాష్ చంద్ర బోస్ అప్పటికి పైన పేర్కొన్న సంస్థలు, పార్టీలు పుట్టనే లేదు. 1948 లోనే ప్రాణాలు వదులుతూ హే రాం అన్నాడు జాతిపిత మహాత్ముడు. అప్పటికి బిజెపి పుట్టలేదు. దర్శనం కోసం అయోధ్య ఆలయం తలుపులు తెరిచింది రాజీవ్ గాంధీ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం. కాబట్టి హిందూ అనే పదం,రాం అనే పదం బిజెపి పేటెంట్ పదాలు కాదు.

**బిజెపి ది నకిలీ జాతీయ వాదం**

భారత స్వాతంత్ర్య ఉద్యమానికి బిజెపి పార్టీకి సంబంధమే లేదు.దేశానికి స్వాతంత్ర్యం వచ్చే నాటికి బిజెపి పుట్టనే లేదు. 2002 వరకు నాగపూర్ లోని ఆర్ఎస్ఎస్ కేంద్ర కార్యాలయంలో జాతీయ జెండాని ఎగురవేయ లేదు. కాబట్టి బిజెపి ది నకిలీ జాతీయ వాదం.

# వేసవి విజ్ఞాన తరగతులను సద్వినియోగం చేసుకోవాలి




వేంపల్లె, మేజర్ న్యూస్: విద్యార్థులు వేసవి విజ్ఞాన తరగతులను సద్వినియోగం చేసుకోవాలని గ్రంథాలయ అధికారి వనజా కుమారి, రిట్మెర్డ్ ఉపాధ్యాయుడు వెంకట్రామిరెడ్డి చెప్పారు. సోమవారం స్థానిక గ్రంథాలయంలో జరిగిన వేసవి విజ్ఞాన తరగతుల సంధర్భంగా హాజరైన విద్యార్థులకు కథలను చెప్పడం జరిగింది. ఈ నేపథ్యంలో వారు మాట్లాడుతూ ఏప్రిల్ 28 నుంచి జూన్ 6వ తేది వరకు గ్రంథాలయం ఆధ్వర్యంలో వేసవి విజ్ఞాన తరగతులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పాఠశాలలకు శెలవులు ఉండడం వలన విద్యార్థులు చెడు ఆలవాట్లుకు దూరంగా ఉండేందుకు ప్రభుత్వం వేసవి విజ్ఞాన తరగతులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గ్రంథాలయంలో విద్యార్థులకు కావాల్సిన కథలు పుస్తకాలతో పాటు ఆయా పోటి పరీక్షలకు చెందిన పుస్తకాలు ఉన్నట్లు చెప్పారు. దేశ, విదేశాలకు చెందిన విషయాలు తెలుసుకొనేందుకు ప్రతి రోజూ పత్రికలను విద్యార్థులు చదవాలని కోరారు. గ్రంథాలయంలో ఉన్న పుస్తకాలు చదవడం వలన కొత్త కొత్త విషయాలను తెలుసుకొనేందుకు అవకాశం ఉంటుందని చెప్పారు. పుస్తకాలను చదవడం వలన విజ్ఞానం పెంచుకోవచ్చు అన్నారు. వేసవిలో క్రీడాల పట్ల ఆసక్తి కూడ పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉద్యోగులకు, ఆర్థిక, డిఏ బకాయిలు చెల్లించాలి

ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: ఉద్యోగులకు, ఆర్థిక, డిఏ బకాయిలు చెల్లించాలని ఎపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్యాంసుందర్ రెడ్డి కోరారు. సోమవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట పాఠశాల అసంబద్ధ విధానాలకు వ్యతిరేకంగా ఎపిటిఎఫ్ చేపట్టిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాతృభాష మీడియం కొనసాగించాలని, ప్రాథమిక పాఠశాలలు, మోడల్ ప్రాథమిక పాఠశాలలు, ఉన్నత పాఠశాలలు యథావిధిగా కొనసాగించాలని, స్కూల్ అసిస్టెంట్ పోస్టులను కొనసాగించాలని, ప్రాథమిక పాఠశాలకు పూర్వ ప్రాథమిక విద్యను అనుసంధా నించాలని, ఓపిఎస్‌ను పునరుద్ధరించాలని, ఐఆర్ ప్రకటించాలని, డిఏ బకాయిలు చెల్లించాలని, 11వ పిఆర్సీ బకాయిలతో పాటు ఆర్థిక బకాయిలను చెల్లించాలని కోరారు. అనంతరం తహసీల్దార్ కి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఏపిటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, జిల్లా కార్యదర్శులు రమేష్ రెడ్డి, మునివర్ధన్ కుమార్, రాష్ట్ర కౌన్సిలర్ క్రిష్ణారెడ్డి, కుళ్ళాయిరెడ్డి, ఆడిట్ కమిటి సభ్యులు అప్సర్ పాషా, జి.పి.వెంకటే శ్వర్లు, ప్రొద్దుటూరు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సుబ్బయ్య, సయ్యద్ భాషా, ప్రొద్దుటూరు మున్సిపల్ శాఖ అధ్యక్ష, ప్రధానకార్య దర్శులు ఈశ్వర్ రెడ్డీ, కొండారెడ్డి, దువ్వూరు మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు సుభాన్, నారాయణరెడ్డి, చాపాడు మండల కార్యదర్శి మల్లిఖార్జున్, రాజుపాళెం మండల కార్యదర్శి నరసింహకుమార్ జిల్లా కౌన్సిలర్లు జాన్ సురేష్, విష్ణువర్ధన్, రామసుదాకర్‌రెడ్డి, దామోదర్, సురేష్, శివానందం, పుల్లారెడ్డి, అబ్దుల్ ఖాదర్, గురివిరెడ్డి, రమణారెడ్డి, గోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

# గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం



యర్రగుంట్ల మేజర్ న్యూస్ స్థానిక గ్రంథాలయంలో వేసే విజ్ఞాన శిబిరం ఏర్పాటు చేసి జన విజ్ఞాన వేదికలో పాల్గొని ఆటలు,పాటలు,మాటల కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా జన విజ్ఞానవేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి బాలయ్య అన్న మాట్లాడుతూ సమాజంలో ఏలుతున్న అనేక మూఢనమ్మకాలను గురించి వివరించారు, వాటి నుండి బయట పడేందుకే అనేక మ్యాజిక్కులు లాజిక్కులు పిల్లలకు నేర్పించారు. మూఢనమ్మకాల నుండి ఎదుర్కొనడానికి మ్యాజిక్ మంచి సాధనం అన్నారు. పదార్థాలకు ఎటువంటి మహత్యాలు ఉండవని సైన్స్ ఎప్పుడో చెప్పిందన్నారు. ప్రతి ఒక్కరూ శాస్త్రీయ ఆలోచన కలిగి ఉండాలని ప్రశ్నించేతత్వం అలవర్చుకోవాలన్నారు. శాఖ గ్రంథాల రికార్డు అసిస్టెంట్ ఉమాదేవి మాట్లాడుతూ వేసవి సెలవులను విద్యార్థులు గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరంలో ప్రతిరోజు వివిధ మనోవికాస కార్యక్రమాలు జరుగుతాయని ప్రతి ఒక్కరూ అనులో పాల్గొని విద్యార్థులకు పాఠకులకు విలువైన విషయాలను బోధించాలని పాఠకులను కోరారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక యర్రగుంట్ల మండల గౌరవ అధ్యక్షుడు కె.వి సుబ్బయ్య పాఠకులు పాల్గొన్నారు.

# జువారి మైన్స్ బ్లాస్టింగ్ వల్ల దెబ్బ తిన్న ఇండ్లకు నష్టపరిహారం ఇవ్వాలి



యర్రగుంట్ల మేజర్ న్యూస్ మండల పరిధిలోని జువారి సిమెంట్ యాజమాన్యం మైన్స్ బ్లాస్టింగ్ చేయటం వల్ల వలస పల్లె గ్రామం దళిత కాలనీ ఇల్లు దెబ్బ తింటున్నాయి వెంటనే ఇండ్లకు నష్టపరిహారం చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వి అన్వేష్ డిమాండ్ చేశారు.సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం గ్రీవెన్స్ సెల్ లో జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ కు వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వి అన్వేష్ మాట్లాడుతూ జువారి సిమెంట్ యాజమాన్యం మైన్స్ బ్లాస్టింగ్ కు వలస పల్లె గ్రామం దళిత కాలనీకి కేవలం 500 మీటర్లు లోపే ఉన్నది కాబట్టి సున్నపురాయి బ్లాస్టింగ్ చేసిన సందర్భంలో బ్లాస్టింగ్ రాళ్లు దళిత కాలనీలోకి పడుతున్నాయి నివాసం ఉన్న ఇల్లు షేక్ అవుతున్నాయి ఇంట్లో వస్తువులు అటవ మీద నుంచి పడిపోతున్నాయి అన్నారు అదేవిధంగా గ్రామంలో త్రాగునీటి బోర్లన్నీ నీళ్లు ఊట అందక ఎండిపోయాయి అన్నారు ప్రధానంగా జువారి మైన్స్ చాలా లోతుగా లైం స్టోన్ తీయటం వల్ల పై భాగాన ఉన్న వలస పల్లె గ్రామంలో ఉన్నటువంటి బోర్లన్నీ మైన్స్ లోకి నీళ్ల ఊట చేరుతున్నది గ్రామంలో పూర్తిగా త్రాగునీటి ఎద్దడి ఏర్పడింది అన్నారు ట్యాంకర్లతో నీళ్లు సప్లై చేసే పరిస్థితికి జువారి యాజమాన్యం తీసుకువచ్చింది అన్నారు కాబట్టి జువారి యాజమాన్యం పై కేసు నమోదు చేసి మైన్స్ బ్లాస్టింగ్ నిలిపేయా లన్నారు మైన్స్ కు దగ్గర్లో ఉన్న భూముల్లో రైతుల వేసిన పంటల తోటలకు దుమ్ము ధూళితో చీనా చెట్లు ఇతర పంటలు దెబ్బతిని రైతుల నష్టపోతున్నారన్నారు పండ్ల తోట రైతులకు పంట నష్టపరిహారం కల్పించాలని కోరారు జువారి యాజమాన్యం వారే గ్రామానికి శాశ్వతంగా త్రాగునీటి పైప్ లైన్ వేసి త్రాగునీటి ఎద్దడి తీర్చాలన్నారు జువారి యాజమాన్యం మైనింగ్ చట్టాన్ని ఉల్లంఘించి బ్లాస్టింగ్ చేస్తుందన్నారు జిల్లా ఉన్నతాధికారులు వెంటనే సమగ్రంగా విచారించాలని కోరారు లేనియెడల న్యాయస్థానాన్ని కూడా ఆశ్రయిస్తామని తెలిపారు

# జీవో నెంబర్ 77ను రద్దు చేయకుండా ఐసెట్ నిర్వహిస్తే అడ్డుకుంటాం : ఏబీవీపీ




ప్రొద్దటూరు, మేజర్ న్యూస్: పీజీ చదవాలనుకునే పేద విద్యార్థులకు గుదిబండలా మారిన జీవో 77ను రద్దు చేసి, ఆ తర్వాతే ఈ ఏడాది ఐసెట్ ను నిర్వహించాలని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శరణ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ప్రొద్దటూరు నగరంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉండగా నేటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ యువగళం పాదయాత్రలో మాట్లాడుతూ తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తానే విద్యార్థులకు గుడిబండల ఉన్న జీఓ నెంబర్ 77 రద్దు చేస్తామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. అధికారం లోకి వచ్చిన తర్వాత ఆ ఊసే ఎత్తడం లేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక ఒక విద్యా సంవత్సరం ముగిసిపోయిందని, లోకేష్ హామీ నెరవేర్చకుండా విద్యార్థులకు కళ్ళబొల్లి మాటలు చెపుతున్నారని ఎద్దేవా చేశారు. ఈ ఏడాది నిర్వహించే ఐసెట్ కు ముందే జీఓ నెంబర్ 77ను రద్దు చేయాలని, లేని పక్షంలో ఐసెట్ పరీక్ష ను అడ్డుకుం టామని హెచ్చరించారు. సమావేశంలో టౌన్ ప్రెసిడెంట్ శివ నారాయణ, నితిన్, వెంకటేష్, శ్రావణ్, సుదర్శన్, స్వరూప్ తదితరులు పాల్గొన్నారు.

# మరణించిన హెూమ్ గార్డు సతీమణికి నియామక పత్రం



కడప క్రైమ్ – మేజర్ న్యూస్ ఇటీవల అనారోగ్యంతో మరణించిన ఎస్.రఘు వర్మ (హెచ్ జి 486) సతీమణి కె. విజయ మేరి కి కారుణ్య నియామకం క్రింద హెూమ్ గార్డు గా నియామక పత్రాన్ని జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో అందచేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ హెూం గార్డ్ కుటుంబ యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అంకిత భావం తో విధులు నిర్వర్తించే సిబ్బంది మరణించడం బాధాకరమన్నారు. పోలీస్ శాఖ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో ఆర్.ఐ శ్రీశైల రెడ్డి పాల్గొన్నారు.

# ఫిర్యాదు దారులకు చట్టపరిధిలో న్యాయం

## జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్‌కుమార్



కడప క్రైమ్ – మేజర్ న్యూస్ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు వచ్చిన ఫిర్యాదు దారులకు చట్ట పరిధిలో న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీస్ కార్యాలయం లో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ( పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ నిర్వహించారు. జిల్లా నలు మూలల నుండి విచ్చేసిన ప్రజలతో ఎస్పీ ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలపై అక్కడికక్కడే సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ చేసి సదరు ఫిర్యాదులపై చట్టపరంగా చర్యలు తీసుకునేలా ఆదేశాలు జారీ చేశారు. సుదూర ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల కు పోలీసు సిబ్బంది ప్రశాంతంగా తమ సమస్య ను వివరించడానికి సహాయం చేశారు.

# ఆధార్ కార్డు క్యాంపులు కోసం ఎదురు చూపులు




వేంపల్లె, మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ఆధార్ స్పెషల్ క్యాంపులను ఏర్పాటు చేస్తామని చెప్పడంతో ప్రజలు ఆధార్ కేంద్రాల వద్దకు వెళ్లి వెను తిరిగి వస్తున్నారు. ఆధార్ క్యాంపులు పెట్టి చిన్న పిల్లలకు పేర్లు నమోదు చేసుకొనేందుకు, ఆధార్ కార్డులో ఉన్న తప్పులను సరి చేసేందుకు అవకాశం ఉండడంతో ఆధార్ సేవలు కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారు. మే 5 నుండి విడతల వారిగా మండలంలోని ఆయా గ్రామాల్లో ఎక్కువగా పెట్టి ఆధార్ కార్డు సమస్యలకు పరిష్కారం చూపుతామని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. అయితే ఆధార్ కార్డు స్పెషల్ క్యాపులను అధికారులు ఏర్పాటు చేయక పోవడంతో ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని కత్తులూరులోని సచివాలయంలో ఉన్న ఆధార్ కేంద్రం కూడ పని చేయక పోవడంతో వేంపల్లె గ్రామానికి చెందిన ప్రజలు పనులు విడిచు పెట్టుకొని ప్రతి రోజూ కత్తులూరుకు వెళ్లుతున్న అక్కడ ఆధార్ సేవలు అందడం లేదని ప్రజలు అంటున్నారు. స్పెషల్ క్యాపులను ఏర్పాటు చేస్తారని పత్రికల్లో వచ్చినప్పటికి ఇంతవరకు మండలంలో ఒక్క చోట కూడా ఆధార్ స్పెషల్ క్యాపులను ఏర్పాటు చేయలేదు. దీంతో ఎప్పుడు ఆధార్ స్పెషల్ క్యాపులను ఏర్పాటు చేస్తారోనని ప్రజలు ఎదురు చూస్తున్నారు. ఆధార్ కేంద్రాలను అంగన్వాడీ కేంద్రాల్లో కూడ ఏర్పాటు చేస్తే ప్రజలకు ఉపయోగంగా ఉంటుందని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై ఎంపిడిఓ కుళాయమ్మను వివరణ కోరగా వేంపల్లె మండలంలోని ఆయా ప్రాంతాల్లో మూడు ఆధార్ కేంద్రాలను ఏర్పాటు చేస్తామని చెప్పారు.

# ప్రమాదవశాత్తు మిద్దెపై నుండి కాలు జారి కిందపడి పెయింటర్ మృతి


ఓబులాపురం రాజశేఖర్ (ఫైల్)

కలసపాడు మేజర్ న్యూస్ కలసపాడు. మండల పరిధిలోని చెన్నారెడ్డి పల్లె దళిత కాలనీకి చెందిన ఓబులాపురం రాజశేఖర్ వయసు 52 సంవత్సరాలు తండ్రి దానం అను ఇతను ఆదివారం ఉదయం 11:30 గంటల సమయంలో ప్రమాదవశాత్తు కాలుజారి మిద్దె పైనుండి క్రిందపడి స్పాట్లోనే చనిపోవడం జరిగింది వివరాలు ఇలా ఉన్నాయి చెన్నారెడ్డి పల్లె దళిత గ్రామానికి చెందిన ఓబులాపురం రాజశేఖర్ గత కొంత కాలం నుండి కడపలో నివాసం ఉంటూ రోజువారి దినసరి కూలీగా పెయింటర్ పని చేసుకుంటూ జీవనాధారం చేయుచున్నాడు ఇతనికి భార్య కొంతకాలం నుండి వీరు ఇరువురి మధ్య మనస్పర్ధలు వచ్చి వేరువేరుగా ఉంటున్నారు ఇతనికి కుమారుడు రాజశేఖర్ కుమార్తె రాణి ఇద్దరు పిల్లలు ఉన్నారు ఇద్దరికి కూడా వివాహం కాలేదు ఇటీవల పాపకు పెళ్లి చేయాలని సంబంధాలు కుదుర్చుకునే లోపే తండ్రి ఈ విధంగా చనిపోవడంతో దిక్కుతోచని స్థితిలో ఇద్దరు పిల్లలు ఆవేదన చెందుతున్నారు కడప రిమ్స్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిర్వహించారురాజశేఖర్ తెలుగుదేశం పార్టీలో క్రియాశీలక సభ్యులుగా వ్యవహరించేవారు తెలుగు దేశం పార్టీ సభ్యత్వం కూడా ఇతనికి ఉన్నది కావున ప్రభుత్వం ఇతనీ పిల్లలకి న్యాయం చేసి కుటుంబాన్ని ఆర్థికంగా అన్ని విధాలుగా ఆదుకోవాలని గ్రామస్తులు తెలియజేశారు రాజశేఖర్ మృతి పట్ల చెన్నారెడ్డి పల్లెలో గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి

# సబ్సిడీ బ్యాంకు రుణాలను సద్వినియోగం చేసుకోండి

## ఎంపీ డీ వో మహబూబ్ బి



కలసపాడు : మేజర్ న్యూస్బీ రాష్ట్ర ప్రభుత్వం 2025ు 2026 ఆర్థిక సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మైనార్టీస్ ద్వారా కడప జిల్లాలోని మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా జిల్లాలోని లబ్ధిదారులు ముస్లింలు జైనులు, పారశీకులు సిక్కులు, ఎకనామికల్ సపోర్ట్ ద్వారా సబ్సిడీ పథకం కింద మూడు స్టాపులుగా ఇవ్వడం జరుగుతుందని కలసపాడు ఎంపీడీవో మహబూబ్ బీ పిలుపు ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ సబ్సిడీ పథకం కింద (బ్యాంకు బుల్ సబ్సిడీ పథకం) మూడు స్లాపులలో ఇవ్వడం జరుగుతుందని ఒకటి కిరాణా పాన్ షాప్ చికెన్ మటన్ ఫ్రూట్స్ స్టాల్స్ కూరగాయలు అమ్మకం ఎలక్ట్రికల్ రిపేర్ సైకిల్ షాప్ మొదలగు పథకములకు ఏర్పాటు చేసుకొనుటకులక్ష రూపాయల వరకు నిధులు విడుదల చేస్తారని, రెండవ స్లాబ్ క్రింద ఏసి ఏసి ఫ్రిజ్ లు, రిపేరింగ్ ఆటోమొబైల్ స్పేర్స్, యూనిట్ బ్యాటరీ సర్వీసింగ్ సెల్ఫోన్ రిపేర్సు సేల్స్ ఫుట్వేర్ షాపు, వర్కింగ్ క్యాపిటల్ ఫ్యాషన్ డిజైన్ బ్యూటీ పార్లర్ మొదలగు పథకాలకు మూడు లక్షల వరకు రవాణా రంగంలో కాస్తులను కోరడమైన దని ఒకటే స్లాబ్ క్రింద 11యూనిట్లకు గాను లక్షా యాభై వేలు రెండవ స్లాబ్ కింద రెండు యూనిట్లు, మూడో స్లాబ్ కింద యూనిట్ మొత్తం 14 యూనిట్లు మైనార్టీస్ ముస్లిం బౌద్ధు లు జైనులు సిక్కులు, పార్సికులు రేషన్ కార్డుదారు లకు కుటుంబం లో ఒకరికి మాత్రమే అవకాశం ఉంటుందని ఈనెల 25వ తేదీలోపు ఆన్లైన్ నందు లద్దుదారులందరూ వయస్సు21నుండి55 సంవత్సరాల లోపు వయసు కలిగిన వారు మాత్రమే పేర్లు నమోదు చేసుకోవాలని ఎంపీడీవో కోరారు.

# చదువుతోనే మంచి భవిష్యత్తు

**అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను సన్మానించిన జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**



**కడప ప్రతినిధి – మేజర్‌న్యూస్ :** చదువుతోనే విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని, ప్రణాళిక బద్ధంగా చదివి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి ఆకాంక్షించారు. సోమవారం స్థానిక శిల్పారామంలో పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి ,జిల్లా ఎస్పీ అశోక్ కుమార్‌లు హాజరయ్యారు. 2024-25 విద్యా సంవత్సరంలో పదవ తరగతిలో జిల్లా స్థాయిలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన మొదటి 10 మంది విద్యార్థులను జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్‌లు సన్మానించి మెమెంటోలు అందజేశారు. అనంతరం విద్యార్థులు, తల్లి దండ్రులతో కలసి ఆత్మీయ విందు భోజనం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ...పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన జిల్లా విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ప్రపంచంతో పోటీపడే సత్తాని మనం మన విద్యార్థులకి అందించాల్సిన అవసరం ఉందన్నారు. నాణ్యమైన విద్యతో సాధారణ విద్యార్దిని కూడా ఉపాధ్యాయులు విజయవంత మైన స్థాయిలో నిలుపగలరని అన్నారు. మార్కులనే కొలమానంగా కాకుండా సాంకేతిక పరిజ్ఞానంతో పాటు ప్రపంచ స్థాయి విజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలన్నారు. జిల్లాలో విద్యార్థులు మంచి ఫలితాలు సాధించడంలో ఉపాధ్యాయులు ప్రముఖ పాత్ర పోషించారని ఈ సందర్భంగా వారిని అభినందించారు. గ్రామస్థాయి నుంచి వచ్చిన విద్యార్థులు ఉన్నత స్థాయిలోకి వెళితే మంచి లీడర్షిప్ క్వాలిటీస్‌తో దేశానికి మంచి సేవ చేయగలుగుతారని అన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థి 595 మార్కులు తెచ్చుకోవడం అంత సులభం కాదని తన కృషిని ప్రోత్సహించిన తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను మనస్ఫూర్తిగా అభినందించారు. జిల్లాలోని సింహాద్రిపురం మండలం రావుల కొలను జడ్పీ హైస్కూల్ కు చెందిన పది తరగతి జోషికా పల్లేటి అత్యధికంగా 595 మార్కులు సాధించినందుకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. అలాగే సిద్ధపటం మండలం జడ్పీ హైస్కూల్‌కు చెందిన అతికారి పల్లవి 594 మార్కులు,పెండ్లిమర్రి మండలం గంగనపల్లి గ్రామానికి చెందిన జడ్పీ హైస్కూల్ నీలం నాగ వీర తరుణ్ 593 మార్కులు, కాశినాయన మండలానికి చెందిన ఏపీ మోడల్ స్కూల్ బండి రామసాయి విగ్నేష్ 593 మార్కులు, వేంపల్లి మండలం రామిరెడ్డిపల్లి గ్రామం జడ్పీ హైస్కూల్ కు చెందిన రుద్ర గంగ జశ్వంత్ రెడ్డి 592 మార్కులు, బద్వేలు మండలానికి చెందిన జడ్పీ హైస్కూల్ అతికారి రక్షిత 591 మార్కులు,జమ్మలమడుగు మండలం ఎం జె పి ఏపీ బీసీ డబ్ల్యూ ఆర్ ఎస్ (బాలుర) గంజికుంట వెంకట శివ సంతోష్ 591 మార్కులు, వేముల మండలానికి చెందిన జడ్పీ హైస్కూల్ జడ కార్తీక్ 590 మార్కులు జమ్మలమడుగు మండలం జడ్పీ హైస్కూల్ కు చెందిన కోట్టం జువేరియ తహసీన్ 590 మార్కులు, తొండూరు మండలానికి చెందిన ఎంజేపి ఏపీ బి సి డబ్ల్యూ రెసిడెన్షియల్ స్కూల్ (బాలికలు) గంజికుంట తన్మయి 589 మార్కులు సాధించిన వారిని ఆయన అభినందించారు.

**నేను జిల్లాలో సెకండరీ గ్రేడ్ టీచర్‌గా పని చేశా.. : ఎస్పీ**

జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ...జిల్లాలో మంచి మార్కుల సాధించిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఎస్పీ కాక ముందు ఈ జిల్లాలోనే సెకండరీ గ్రేడ్ టీచర్ గా పని చేశానన్నారు. విద్యార్థి భవిష్యత్ ను నిర్ణయించే గొప్పతనం గురువులకు దక్కుతుందన్నారు. 1వ తరగతి నుండి యూనివర్సిటీ వరకు ప్రభుత్వ పాఠశాలల్లో, కళాశాలల్లోనే చదివానన్నారు. తల్లిదండ్రులు ఇతరులతో పోల్చకుండా వచ్చే ఇంటర్ డిగ్రీ ఐదు సంవత్సరాల పై దృష్టి సారించి తోడ్పాటును అందించాలన్నారు. విద్యార్థులు పట్టుదల ప్రణాళికతో చదివి ఉన్నత స్థానాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. డీఈవో శంషుద్దీన్ మాట్లాడుతూ...జిల్లా పది ఫలితాల్లో 80శాతం సాధించి రాష్ట్రం లో18 వ స్తానంలో వుందన్నారు. జిల్లా విద్యార్థులు పదో తరగతిలో మంచి ఫలితాలు సాధించారన్నారు. 500 నుంచి 550 మార్కుల మధ్య 1241 మంది సాధించగా 500 నుండి 590 మార్కుల మధ్య 395 మంది ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు సాధించారన్నారు. లక్షల రూపాయలు ఖర్చుపెట్టి చదివిన ప్రైవేటు విద్యా సంస్థలోని విద్యార్థులు సాధించిన అత్యధిక మార్కులకు ప్రభుత్వ పథకాలతో పైసా ఖర్చు లేకుండా ఉచితంగా ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థుల మార్కులకు పెద్ద తేడా లేదని ఈ విషయాన్ని తల్లిదండ్రులు గ్రహించి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీఈవో శంషుద్దీన్, జిల్లాసోషల్ వెల్ఫేర్ డిడి సరస్వతి, జెడ్పి సీఈఓ ఓబులమ్మ,సర్వ శిక్ష అభియాన్ ఏపీసీ నిత్యానందా రాజు,ఇతర శాఖల జిల్లా అధికారులు, డిప్యూటీ డిఈఓ రాజగోపాల్ రెడ్డి,మీనాక్షిలు,వివిధ ప్రభుత్వ పాఠశాలల హెడ్మాస్టర్లు, టీచర్లు, విద్యార్థులు, తల్లిదండ్రులు,తదితరులు పాల్గొన్నారు.

# వైయస్ షర్మిల రెడ్డి 12న కడపకు రాక



కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ : పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి 12వ తేదీన కడప వస్తున్నట్లు విజయ జ్యోతి తెలిపారు. సోమవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఇందిరాభవన్లో నాయకులు, కార్యకర్తల సమావేశంలో విజయ జ్యోతి మాట్లాడుతూ షర్మిల గారి రాక సందర్భంగా ఏర్పాట్లపై నాయకులతో చర్చించారు. పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా నాయకులతో షర్మిల పార్టీ అభివృద్ధికి దిశా నిర్దేశం నిర్దేశం చేస్తారన్నారు. పర్యటన పూర్తి వివరాలు త్వరలో తెలియజేస్తామని చెప్పారు. సమావేశంలో నగర అధ్యక్షులు అఫ్జల్ ఖాన్ డిసిసి ఉపాధ్యక్షులు సిరాజుద్దీన్ కదిరి ప్రసాద్ గౌడ్ ప్రధాన కార్యదర్శి గౌస్ పీర్, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు మామిళ్ళ బాబు, మైనార్టీ జిల్లా అధ్యక్షులు రహమతుల్లా ఖాన్, మైనార్టీ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ నీలం, మైనార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఖాజా మైనుదిన్, మైనార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రఫీఖ్ ఖాన్ , క్రిస్టియన్ మైనార్టీ జిల్లా అధ్యక్షులు పిడి సంజయ్ కాంత, శ్యామలమ్మ, సునీత అబ్దుల్ సత్తార్ హరి ప్రసాద్.బు గంగయ్య హమీద్, అబ్దుల్ సత్తార్, హరి ప్రసాద్, గంగయ్య, పాలగిరి శివ, మహబూబ్ బాషా పాల్గొన్నారు

**ప్రజా సమస్యల మీద ఎస్పీని కలిసిన విజయ జ్యోతి**

సోమవారం విజయ జ్యోతి జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా జిల్లాలోని పలు సమస్యలు జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకెళ్లి పరిష్కార నిమిత్తం విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సిరాజుద్దీన్ కదిరి ప్రసాద్ గౌడ్ డిసిసి ప్రధాన కార్యదర్శి సయ్యద్ గౌస్ పీర్ పాల్గొన్నారు,

# మతం మారితే వ్యక్తి సామాజిక స్థితి మారదు

**దళిత క్రైస్తవులను ఎస్సీలుగా గుర్తించాలి**
**ఏపీపీఎఫ్ జిల్లా అధ్యక్షులు మల్లెం విజయభాస్కర్**



**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎస్సీలు క్రైస్తవ మతం స్వీకరిస్తే ఎస్సీ అర్హత కోల్పోతారని,మొన్న ఏపి హైకోర్టు ఇచ్చిన తీర్పు సరైంది కాదని ఏపి పిఎఫ్ జిల్లా అధ్యక్షుడు మల్లెం విజయ భాస్కర్ అన్నా రు.సోమ వారం కడపలో ఆయన మాట్లా డుతూ అలాగైతే అనేక కులాల నుండి క్రైస్తవ మతం తీసుకున్న వారికి వారి కులం మారుతుందా? అని ప్రశ్నించారు. కులానికి, మతా నికి సంబంధం ఏమిటని ప్రశ్నించా రు.ఏ కులంలో లేని విధంగా కేవలం ఒక ఎస్సీ కులానికే ఈ విధంగా తీర్పు ఇవ్వడం సరైంది కాదన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలో కూడా కులం వేరు మతం వేరు అని చెబుతుంద న్నారు . మతాన్ని సాకుగా చూపి ఎస్సీ కులానికి అన్యాయం చేయవద్దని హితవు పలికారు.ఇది భారత రాజ్యాంగం నికి ఒక మాయని మచ్చని, భారత రాజ్యాం గాన్ని తప్పుదోవ పట్టించడ మే అవుతుందన్నారు.నిన్న ఇచ్చిన కోర్టు తీర్పులో విచారిస్తే హైకోర్టులో కేసు వేసిన వ్యక్తి పాస్టర్ గా పనిచేస్తున్నానని, తన కులం ఎస్సీ అని చెప్పినప్పటికీ మతం మారితే కులం మారుతుందని అందుకు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ సెక్షన్ వర్తించదని హై కోర్టు తీర్పు ఇవ్వడం విడ్డూరంగా ఉందన్నారు. ఇదే విధంగా గతంలో సుప్రీంకోర్టు మతానికి కులానికి సంబంధం లేదని భారత రాజ్యాం గం ప్రకారం చెబుతుందన్నారు 18 సంవత్సరాలు నిండిన ఏ వ్యక్తి అయినా వారికి నచ్చిన మతం స్వీకరించే హక్కు ఉందని అత్యు న్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు గతంలో తీర్పునిచ్చిందన్నారు భారతదేశంలో ఉన్న న్యాయ స్థానాలు గత కొంతకాలం నుండి చూస్తున్నాం ప్రస్తుతం ఉన్న న్యాయమూర్తులు ఇచ్చే తీర్పులు విడ్డూరంగా ఉన్నాయని అసలు వీళ్ళు రాజ్యాంగం చూసి తీర్పులు స్తున్నారా లేక వాళ్ళ సొంత ఆలోచన ప్రకారం తీర్పులు ఇస్తున్నారా అని అనుమానంగా వ్యక్తం చేశారు.సుప్రీంకోర్టు అయినా హైకోర్టు అయినా రాజ్యాంగానికి అనుగుణంగా తీర్పులు ఇవ్వాల న్నారు కానీ రాజ్యాంగానికి వ్యతిరేకంగా తీర్పులు ఇవ్వటం కరెక్ట్ కాదన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బౌద్ధమతం తీసుకున్న దళితులకు ఎస్సి హోదా కల్పించా రని గుర్తు చేశారు.ఇ లాంటి సమస్యలను దృష్టిలో ఉంచుకుని దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ఆయన డిమాండ్ చేశారు భారత రాజ్యాంగంలో స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృ త్వాలు ఉన్నాయని దళిత క్రైస్త వులకు మత స్వేచ్ఛ హక్కులు, రక్షణ కల్పించాలని క్రైస్తవులపై దాడులను అరికట్టాలని ప్రభు త్వాన్ని కోరారు.

# ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా కామ్రేడ్ డి. మహమ్మద్ ఎన్నిక



జమ్మలమడుగు, మేజర్‌న్యూస్: జమ్మలమడుగు పట్టణానికి చెందిన ఏపీజీబీ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ డి.మహమ్మద్ నీ నూతనంగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు ఎంప్లాయిస్ అసోసియేషన్‌కు ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైనట్లు పత్రికా ప్రకటనలో తెలియజేసారు. సోమవారం హైదరాబాద్ మియాపూర్‌లోని ఆల్ ఇండియా రీజినల్ రూరల్ బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియేషన్ కేంద్రం కార్యాలయంలో ఏఐ ఆర్ఆర్ బిఇఎ జాతీయనాయకులు ఏపీటి ఆర్ఆర్‌బిఇఎ అధ్యక్షులు బి.రవి కాంత్, టిజిబిఇయు అధ్యక్షులు పి. వేణురావు,ఎన్ఎఫ్ఆర్ఆర్‌బిఇఎ జాయిం ట్ సెక్రటరీ పి.వి రాహుల్ తేజ్ ల ఆధ్వర్యంలో చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్, సప్తగిరి గ్రామీణ బ్యాంక్, ఆంధ్ర వికాస్ గ్రామీణ బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియేషన్లులతో నిర్వహించిన సంయుక్త సమావేశంలో ఏకగ్రీవంగా కామ్రేడ్ డి.మహమ్మద్‌ను ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు ఎంప్లాయిస్ అసోసియేషన్‌కు ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కామ్రేడ్ డి.మహమ్మద్ మాట్లాడుతూ మా నాయకులు,మా మాతృసంస్థ ఏఐ ఆర్ఆర్ బిఇఎ సెక్రటరీ జనరల్ ఎస్.వెంకటేశ్వరరెడ్డి అవిశ్రాంత అలుపెరుగనిపోరాటం ఫలితమే ఈ బ్యాంకుల విలీనం మరియు ఈనాడు ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు అన్నారు. ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కోసం యాజమాన్యంతో ఎక్కడ రాజీలేని పోరాటం చేస్తామ న్నారు. అన్ని గ్రామీణ బ్యాంకులతో మమేకమై కలిసి చేస్తూ సభ్యుల సమస్యల పరిష్కారం కోసం తమ శక్తి వంచన లేకుండా పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమం లో ఏపీజీబీ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు కామ్రేడ్ ఇ. హనుమంత రెడ్డి, సీజిబి,ఎస్జిబి, ఏపీజివిబి బ్యాంకుల అధ్యక్ష,కార్యదర్శులు పాల్గొన్నారు.

# వైయస్ షర్మిలతో నియోజకవర్గ ఇన్చార్జిలు కలయిక



**పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్ :** పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జ్ ధ్రువకుమార్ రెడ్డి వైయస్ షర్మిలతో మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఏపీ పీసీసీ అధినేత వైఎస్ షర్మిలా రెడ్డిని కలిసిన కడప జిల్లాలోని నియోజకవర్గ ఇన్చార్జులు సోమవారం విజయవాడలోని కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయం ఆంధ్ర రత్న భవనం నందు కడప జిల్లాలోని అనేక సమస్యల పై సుదీర్ఘంగా చర్చించడమైనది, ఆ సమస్యలకు తగు సలహాలు సూచనలను అందించి దిశా నిర్దేశం చేసినటువంటి పీసీసీ చీప్ వైయస్ షర్మిల రెడ్డి .ఈ కార్యక్రమంలో పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ మూలంరెడ్డి ధ్రువ కుమార్‌రెడ్డి, జమ్మలమడుగు నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ శివమోహన్ రెడ్డి, ప్రొద్దుటూరు నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ ఇర్ఫాన్ బాషా, కమలాపురం నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ అశోక్ కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పద్యాలు చదవడం, రాయడం, వినడం వలన చక్కని ఆదర్శవంతమైన జీవితం

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** పద్యాలు చదవడం, రాయడం, వినడం వలన చక్కని ఆదర్శవంతమైన జీవితం పొందవచ్చని ప్రముఖ రచయిత, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డి.కె. చదువుల బాబు అన్నారు. సోమవారం స్థానిక రామేశ్వరం లోని బాలబాలికల గ్రంథాలయం ఆధ్వర్యంలో వసంత పేట మున్సిపల్ హైస్కూల్ లో జరుగుతున్న గ్రంథాలయ వేసవి విజ్ఞాన శిబిరంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పద్యాలలోని మంచిని గ్రహిస్తే జీవితం పరిమళిస్తుందని, మానసిక వికాసం కలుగుతుందని వివరించారు. వేమన, సుమతి, తెలుగు బాల మొదలగు అగ్ర శతకాల పద్యాలు చదవడం, రాయడం, వినడం వలన చక్కని ఆదర్శవంతమైన జీవితం, విలువలతో కూడిన నడవడిక నేర్చుకోవచ్చని తెలిపారు. అనంతరం విద్యార్థులకు జిరాఫీ చెస్ కోచ్ లు నాగార్జున, అరవింద్ జిరాఫీ చెస్, క్యారమ్స్, ఖోఖో నేర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవిశంకర్ రెడ్డి, హైస్కూల్ సిబ్బంది రెహ్మాన్ ఖాన్, శారదా, గ్రంథాలయ రికార్డు అసిస్టెంట్ ఇబ్రాం సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.